ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

గురువారం 12-11-2026 పేజీలు : 16

ఎండు గంజాయి విక్రయిస్తున్న
ముగ్గురు అరెస్టు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 11, (విజన్ ఆంధ్ర) : ఎండు గంజాయి అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు గంజాయి కొనుగోలు చేసిన మరో వ్యక్తిని స్టేషన్ ఘన్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 40 గ్రాముల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్, రూ. 1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎండు గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురితో పాటు కొనుగోలు చేసిన మరో వ్యక్తిని పట్టుకున్నారు.

2 పేజీలో...

కేపీహెచ్‌బీ ప్రభుత్వ
పాఠశాల స్థల పరిరక్షణకు
ముందడుగు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు శేరి సతీష్ రెడ్డి కృతజ్ఞతలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 12: ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్‌లోని హౌసింగ్ బోర్డు లేఔట్‌లో పాఠశాల కోసం కేటాయించిన స్థలాన్ని అధికారికంగా ప్రభుత్వ పాఠశాల స్థలంగా గుర్తించే ప్రక్రియకు ముందడుగు పడింది. ఈ విషయంలో స్పందించి చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శేరి సతీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

7 పేజీలో...

కొంతమందికి నష్టమైనా..
కొన్ని తరాలకు భవిష్యత్తు ఇవ్వాలనే
తమ్మిడి కుంటను కాపాడాం

- సీఎం రేవంత్ రెడ్డి

- నిజ జీవితంలోనూ హీరో నాగార్జునే..

2 ఎకరాలు ఇచ్చి చెరువుకు ప్రాణం పోశారు!

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు 14 ఎకరాలకు కుంచించుకుపోయి కనుమరుగయ్యే దశకు చేరిన తమ్మిడి కుంట.. ఇప్పుడు 30 ఎకరాల్లో సరికొత్త అందాలతో నగరవాసులను ఆకట్టుకుంటోంది. మంగళవారం తమ్మిడి కుంట చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవంపై కీలక ప్రకటనలు చేశారు.

17 పేజీలో...

మహబూబాబాద్ జిల్లాలో 19 కేసులకు సీజ్ చేయబడిన
రూ.49.84 లక్షల విలువైన
99.688 కిలోల డ్రై గంజాయి దగ్ధం

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) : ఈగల్ (Elite Action Group for Drug Law Enforcement) ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్డీపీఎస్ (చీఐూా) చట్టం కింద నమోదైన 19 కేసులకు సంబంధించి పోలీసులు స్వాధీనం చేసుకున్న 99 కిలోల 688 గ్రాముల డ్రై గంజాయిని చట్టపరమైన నిబంధనల ప్రకారం పూర్తిగా దగ్ధం చేశారు. దీని విలువ సుమారు రూ. 49,84,400/-గా అంచనా వేయబడింది.

8 పేజీలో...



విషవాయువుల ముసుగులో మంచిర్యాల

డంపింగ్ యార్డులో నిత్యం వ్యర్థాల దహనం..

రోగాల బారిన పడుతున్న కాలనీల ప్రజలు

అమరవీరుల స్తూపం నుంచి లక్ష్మీ టాకీస్ వరకు కమ్మేసిన దట్టమైన పొగ

మాస్కులు లేకుండా చలిలో, విషపొగలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు మాస్కుల పంపిణీ- పోలీస్ సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

కనీస రక్షణ లేకుండానే పోలీసుల విధులు..

రంగంలోకి దిగిన విజన్ ఆంధ్ర!

హాజీపూర్ మంచిర్యాల నవంబర్ 11 విజన్ ఆంధ్ర) :మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాలుష్యం కోరలు చాచుతోంది. పట్టణ ప్రజల ఆరోగ్యంతో పాటు నిరంతరం ప్రజారక్షణలో ఉండే పోలీసుల ఆరోగ్యాన్ని సైతం డంపింగ్ యార్డు పొగ హరిస్తోంది. మంగళవారం సాయంత్రం మంచిర్యాల పట్టణంలోని ప్రధాన కూడళ్లన్నీ దట్టమైన విష పొగతో నిండిపోయి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కేటీఆర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన డి. అనిల్ రెడ్డి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 12 : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శేరిలింగంపల్లి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డి. అనిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.కేటీఆర్ నివాసంలో ఆయనను కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతిగా కేటీఆర్ ప్రజలకు అందిస్తున్న సేవలను అనిల్ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ్, వెంకట్, టీం అనిల్ రెడ్డి మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లాయగూడలో ఇంకుడు గుంతల పనులు ప్రారంభం



కుకునూరుపల్లి, నవంబర్ 11, విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని ఎల్లాయగూడ గ్రామంలో సర్పంచ్ సున్నం సుదర్శన్ ఆధ్వర్యంలో (విబిజి)రామ్‌జీ పథకంలో భాగంగా బుధవారం పలు పనులను ప్రారంభించారు. ఇంటింటా ఇంకుడు గుంతలు, పశువుల తాగునీటి తొట్లు, వ్యక్తిగత ఫామ్ పాండ్ల నిర్మాణ పనులకు ముగ్గులు పోసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, గ్రామంలో చేపడుతున్న పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాసపాక జానీ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు కొంతం కరుణాకర్, మాసపాక ప్రవీణ్, మాసపాక మహేశ్వరి, బాదరమైన మధుకర్, సున్నం కనకమ్మ, సున్నం అనూష, గ్రామస్తులు లక్ష్మణ్, అశోక్, యాదగిరి, నరేష్, సాయిలు, కనకయ్య పాల్గొన్నారు.

ఎండు గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు

మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 40 గ్రాముల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్, రూ.1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానం ద్వారా రిమాండ్‌కు తరలించారు. నిందితులు జాటోతు రాజేష్ అలియాస్ నితిన్ (19), దుర్గ్య తండా, జఫర్‌గఢ్ మండలం, స్టేషన్ ఘన్‌పూర్ కు చెందిన జాడి శ్రీకాంత్ (25), మునిగల రాజేష్ (19), కలకోల దిలీప్ (32) పాంనూర్ గ్రామం ఈ నలుగురిని ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు ఎండీ జమాలుద్దీన్, నరేష్, సాయి చరణ్, ఎండీ రజాక్, రంజిత్‌లు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందిని సీఐ శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా విక్రయించినా, కొనుగోలు చేసినా, తమ వద్ద నిల్వ ఉంచుకున్నా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అక్రమ కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 12: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు.బుధవారం తన క్యాంపు కార్యాలయం నుంచి కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యే టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సమగ్రంగా సమీక్షించారు.ప్రతి డివిజన్‌లో ఇప్పటివరకు ఎంతమంది పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకున్నారు? ఇంకా ఎంతమంది అర్హులు నమోదు చేసుకోవాల్సి ఉంది? అనే వివరాలను ఆయా నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఓటు నమోదు ప్రక్రియలో మరింత చురుకుగా వ్యవహరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ఓటు నమోదు విషయంలో ఎవరికైనా సందేహాలు లేదా సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్కరించి, వీలైనంత ఎక్కువ మంది పట్టభద్రుల ఓట్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.ఓటు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని పేర్కొన్న ఎమ్మెల్యే, అర్హులైన పట్టభద్రులందరి ఓటు నమోదు పూర్తయ్యే వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

హన్నిస్ డిజైనర్ స్టూడియో వార్షికోత్సవంలో బండి రమేష్



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 12: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో నిర్వహించిన హన్నిస్ డిజైనర్ స్టూడియో 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్టూడియో నిర్వాహకురాలు కొడవల్లి గోవర్ధని ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హన్నిస్ డిజైనర్ స్టూడియో మరింత అభివృద్ధి సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, అరవింద్ రెడ్డి, రాజేష్, గౌడ్ శ్రీనివాసబాబు, సాయిబాబా చౌదరి, బాబ్జీ, చావా శ్రీనివాస్, రామారావు, రమణ, నలినీకాంత్, కళ్యాణ్, రవి, బొచ్చు మల్లీ, ఆవుల వేణు, సంధ్య, వాణి, సుజాత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ మోడల్ రైతు మార్కెట్లో

మధుమేహంపై అవగాహన

- డయాబెటిస్‌పై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్ ఆవిష్కరణ

- ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామంతో మధుమేహానికి దూరంగా ఉండొచ్చు: లయన్ డా. ప్రఫుల్లా రెడ్డి, లయన్ అన్నెం కోటిరెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబర్ 11, (విజన్ ఆంధ్ర): మధుమేహం (డయాబెటిస్) వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఎర్రగడ్డ మోడల్ రైతు మార్కెట్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుమేహం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, నిత్యం వ్యాయామం చేయడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలతో రూపొందించిన అవగాహన పోస్టర్‌ను మార్కెట్ అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ సతీష్ కుమార్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా లయన్ డా. ప్రఫుల్లా రెడ్డి, లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ.. మధుమేహ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా వ్యాధి ముప్పును తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం.. మధుమేహంపై అవగాహనే ఆరోగ్య రక్షణకు తొలి అడుగు!

గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- మిట్టపల్లి, గుల్లకోట గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల పరిశీలన

- ప్రతి ఇంటికి ఇంకుడు గుంత.. ప్రభుత్వ భవనాలకు కమ్యూనిటీ సోక్‌పిట్లు నిర్మించాలి

- వివి- జి రామ్ జి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి :

- అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

లక్షెట్టిపేట నవంబర్11(విజన్ ఆంధ్ర) గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం లక్షెట్టిపేట మండలంలోని మిట్టపల్లి, గుల్లకోట గ్రామ పంచాయతీలను సందర్శించిన ఆయన వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

మిట్టపల్లి గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, వివి-జి రామ్ జి పనులు, పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం అందించాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివి-జి రామ్ జి పనుల్లో కూలీల సంఖ్యను పెంచి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

భూపాలపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర) గోరి కొత్తపల్లి మండలం చెన్నపూర్ గ్రామంలోని 263వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తును పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్లు, కొత్త ఓటరు నమోదులు, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులకు సంబంధించి అందిన దరఖాస్తుల వివరాలను బూత్ స్థాయి అధికారిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలని సూచించారు. 16వ తేదీ శుక్రవారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో నమోదు కొరకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ ఓటరు కార్డులో పేరు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవడంతో పాటు, అవసరమైన



అనంతరం గుల్లకోట గ్రామ పంచాయతీలో పర్యటించి వివి- జి రామ్ జి పథకంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు, విలేజ్ ఆర్గనైజేషన్ (వీ ఓ) భవనం, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులతో పాటు పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించడంతో పాటు ప్రతి ప్రభుత్వ భవనానికి కమ్యూనిటీ సోక్‌పిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఊటకుంటలు నిర్మించి వర్షపు నీటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. అనిల్ కుమార్, మిట్టపల్లి, గుల్లకోట గ్రామాల సర్పంచులు బానేష్, దేవమణి, ఏపీవో వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు రాజమణి, సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలో హల్దీ కార్యక్రమంలో పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని విశాఖ కాలనీ వాస్తవ్యులు చక్రపాణి గారి కుమార్తె హల్దీ కార్యక్రమంలో పాల్గొని కాబోయే. వధువుని ఆశీర్వదించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి. పొద్దుటూరి. వినయ్ కుమార్ రెడ్డి గారు. వారితో పాటు ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన చైర్మన్, డైరెక్టర్లకు ఎమ్మెల్యే శాలువాలతో ఘన సత్కారం

లింగాల గణపురం నవంబర్ 11 (ఆంధ్ర) : జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం కళ్లెం గ్రామంలో ఇటీవల జరిగిన పాలకేంద్రం ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన చైర్మన్ అభ్యర్థి జిల్లాల పాపిరెడ్డితో పాటు తొమ్మిది మంది డైరెక్టర్లు ఘన విజయం సాధించిన సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి ఆధ్వర్యంలో విజేతలు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించిన చైర్మన్ జిల్లాల పాపిరెడ్డితో పాటు డైరెక్టర్లు నాకీర్త కిష్టయ్య, నాకీర్త మల్లయ్య, మబ్బు పరశురాములు, పుండ్రు కవిత, మబ్బు రాములు, సల్లూరి భాస్కర్, కొండబోయిన బాలరాజు, నాకీర్త స్వప్నలను శాలువాలతో ఘనంగా



సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా మిత్రులకు, ప్రజలకు ధన్యవాదాలు



- ప్రభుత్వ పాఠశాల స్థలం పరిరక్షణ ప్రజల సమిష్టి విజయం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 12: కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు పరిధిలోని రమ్యా గ్రౌండ్స్ వద్ద ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి కేటాయించిన 2.39 ఎకరాల స్థలాన్ని కాపాడుకోవడం ప్రజలందరి సమిష్టి విజయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ పోరాటంలో సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, స్థానిక నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రమ్యా గ్రౌండ్స్ వద్దనున్న స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల మెదక్ జిల్లా కలెక్టర్ మనో చౌదరి ఈ 2.39 ఎకరాల స్థలాన్ని విద్యాశాఖకు బదిలీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, ఇది ఏ ఒక్కరి విజయమో కాదని.. ప్రజలందరి విజయమని పేర్కొన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి పునాదులు వేసి పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హౌసింగ్ బోర్డు స్థలాల పేరుతో ఈ భూమిని విక్రయించేందుకు బోర్డులు ఏర్పాటు చేసి వేలం వేసే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు.ఈ విలువైన స్థలాన్ని విక్రయించకుండా కాపాడేందుకు ప్రజలతో కలిసి ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేశామని చెప్పారు. ఈ ఉద్యమంలో కేపీహెచ్‌బీ ప్రజలు, స్థానిక నాయకులు, ముఖ్యంగా మీడియా మిత్రులు అందించిన సహకారం ఎంతో కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మీడియా మిత్రులు తమ ప్రసార, వార్తా మాధ్యమాల ద్వారా ఈ సమస్యను ప్రజల ముందుకు తీసుకెళ్లి ప్రజా ఉద్యమానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమిష్టి కృషి ఫలితంగానే నేడు ఈ స్థలం విద్యాశాఖకు బదిలీ అయిందన్నారు.ఎట్టకేలకు స్థలం విద్యాశాఖకు బదిలీ కావడంతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి మార్గం సుగమమైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. త్వరలోనే పాఠశాల నిర్మాణం పూర్తి చేసి స్థానిక విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాల్లో మిగిలి ఉన్న ప్రభుత్వ భూములను కూడా విక్రయించకుండా ప్రజా అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు ఉపయోగపడే విలువైన ప్రభుత్వ భూములను విక్రయిస్తే భవిష్యత్తు తరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ అవసరాలకు ప్రభుత్వ స్థలాలు లేకుండా పోతే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.ఈ విజయం కోసం సహకరించిన కేపీహెచ్‌బీ ప్రజలకు, స్థానిక నాయకులకు, మీడియా మిత్రులకు, అలాగే స్థలాన్ని విద్యాశాఖకు బదిలీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ మనో చౌదరికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, పగడాల బాబురావు, కృష్ణారెడ్డి, ప్రభాకర్, రాజేష్ రాయి, గోపి, శివారెడ్డి, ఉపేంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, వలవల నాయుడు, తిరుపతి శ్రీనివాస రెడ్డి, తులసిరెడ్డి, నర్సింగ్ రావు, రామకృష్ణ, సాంబశివరావు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు లత, పద్మ, బేగం, వరలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెలికట్టలో 23 సీసీ కెమెరాల ప్రారంభం
దాతల సహకారంతో ఏర్పాటు

కుకునూరుపల్లి, నవంబర్ 11, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలికట్ట గ్రామంలో బుధవారం 23 సీసీ కెమెరాలను అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణకు, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల భద్రత కోసం ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని, ఇందుకు ప్రజలు, దాతలు సహకరించాలని సూచించారు. దాతల సహకారంతో వెలికట్ట గ్రామంలో ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు, తొగుట సీఐ మాడ్గుల శ్రీను, కుకునూరుపల్లి ఎస్సై బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ మానస సురేందర్రావు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడల అభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం'



రామకృష్ణాపూర్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : క్రీడల అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తుందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. బుధవారం మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలను ఏరియా జిఎం రాధాకృష్ణ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న పోటీలలో సింగరేణి ఏరియాలకు చెందిన క్రీడాకారులు,ఆరు జట్లు పాల్గొంటున్నట్లు చెప్పారు. ఫైనల్ మ్యాచ్ సైతం ఇక్కడే నిర్వహిస్తున్నట్లు జిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, డిజియం పర్సనల్ అశోక్,కార్తీక్,సురేందర్, అశోక్, నరేందర్, శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన దిక్సూచి వ్యవస్థాపకులు రంజిత్ కుమార్
- విద్యార్థుల అభ్యసనంపై సంతృప్తి వ్యక్తం
- పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ



జన్నారం, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పరిధికి చెందిన అ క్కపెల్లిగూడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలను బుధవారంరోజున దిక్సూచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జన్నారం మండలవాసి భూముల రంజిత్ కుమార్ సందర్శించారు. అమెరికాలో స్థిర పడిన ఆయన దిక్సూచి ఫౌండేషన్ స్థాపించి మం డలంలోని ఐదు పాఠశాలలను దత్తత తీసుకుని, వాటికి కావలసిన కనీస సౌకర్యాలు కల్పించేందు కు కృషి చేస్తున్న విషయం తెలిసిందే.అదేవిధంగా తన స్వగ్రామమైన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని లోత్తునూరు గ్రామంలో వున్న ప్రాథ మిక పాఠశాలను సైతం ఈ పాఠశాలల తరహాలో తీర్చిదిద్దేందుకు ఆయన ఈ పాఠశాల సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు కావలసిన మరిన్ని సౌకర్యాలు కల్పిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంకం కరుణ, అజ్మీర్ రమేష్, పనస మౌనిక, నెమలికొండ కృష్ణ, మంజుల, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమాదేవి తదితరులు రంజిత్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

తపాలపూర్ యూత్ అసోసియేషన్ ఎన్నిక



జన్నారం, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : తపాలపూర్ యూత్ అసోసియేషన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నారం మండలం లోని తపాలపూర్ గ్రామ యువకులు బుధవారం రోజున గ్రామంలో సమావేశమై యూత్ అసోసియే షన్ ను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నుంకం వంశీ కృష్ణ, ఉపాధ్యక్షులుగా సొధాని హరీష్, ప్రధానకార్యదర్శులుగా అభిలాష్, మామిడి విన య్, కోశాధికారిగా పాదం రాకేష్, సంయుక్త కార్య దర్శులుగా సల్ల అరుణ్, శకపురం అజయ్, నిర్వహణ కార్యదర్శులుగా గుంటుకు మహేష్, దుర్గం ప్రసాద్, ప్రజా సంబంధాల సమన్వయ కర్త లుగా అల్లంల కిరణ్, మైలరపు దుర్గయ్య,సోషల్ మీడియా ఇంఛార్జిలుగా ఆకుల అజయ్, మైధం అభిలాష్, చిలుక మనోహర్ , సలహాదారులుగా అల్లంల శ్రీను, పాదంగట్టు స్వామి, రాకేష్, ఆరోగ్య సమన్వయకర్తలుగా ఏనుగుల వంశీ, రవితేజ, వ్యవసాయ సమన్వయ కర్తలుగా పుట్టకొక్కుల మహేష్, గంట శ్రీను, సామాజిక సమన్వయకర్తలు గా చిరుత మనోహర్ ,పెంకర్ల రాజు, విద్యా సమన్వయకర్తగా దండికే రాకేష్, సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జిలుగా సాయికృష్ణ, రాజు, క్రీడల సమన్వయకర్తగా ముత్యాల అన్వేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నిర్మల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి
-రైతుల బ్యాంకు రుణాలు పూర్తిగా మాఫీ చేయాలి
-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్



నిర్మల్ : నవంబర్ 11:విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు.
ప్రభుత్వం నిర్మల్ జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి, రైతుల బ్యాంకు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా రైతుల కష్టాలు మారడం లేదని, రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం
మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్ - సీతారాంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రానున్న ఎండకాలంలో ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు పిలుపు



నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించి, దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా కాపాడటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ సీతారాంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఎవరూ దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యాన్ని తరలించి మద్దతు ధరతో పాటు బోనస్ ప్రయోజనాలను పొందాలని సూచించారు. నీటి ఎద్దడి దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు మేలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుల ఆదేశాల మేరకు వేసవి ప్రణాళికలపై రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. రానున్న వేసవిలో ఎల్నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని, సాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు ముందుచూపుతో వ్యవహరించాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల రైతులు పెద్ద మనసుతో ఆలోచించి, యాసంగిలో ఎక్కువ నీరు అవసరమయ్యే వరికి బదులుగా ఆరుతడి, ప్రత్యామ్నాయ లాభదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ సాగు వ్యయాన్ని తగ్గించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సురిమిల్ల సౌమ్య, కార్పొరేటర్ రాచకొండ గోపాల్ రావు, మెప్మా పీడీ సుభాష్, ఏఈ (అగ్రికల్చర్) మహేందర్, ఐకేపీ సెంటర్ ఇన్చార్జ్ వర్ష, టీఎంసీ ప్రతినిధులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు లింగయ్య, దర్ని మల్లేష్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొయ్యాల కొమురయ్య, తీగల్పహాడ్ మాజీ సర్పంచ్ తెలేటి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ సీతారాంపల్లి ఇన్చార్జ్ కొక్కిరాల మోహన్ రావు, మాజీ వార్డు సభ్యులు గౌస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ విద్యా దినోత్సవం

బైంసా : నవంబర్ 11: విజన్ ఆంధ్ర బైంసాలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. రఘునాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ యు. రవికుమార్ మాట్లాడుతూ, విద్య పట్ల ఆజాద్ చూపిన అంకితభావం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అధ్యాపకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ఆరే రాజు, డాక్టర్ జాదవ్ ఓం ప్రకాష్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిఖనిలో మైసమ్మ 5వ వార్షికోత్సవం..

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 11: బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని మైన్‌లో శ్రీ మహాలక్ష్మి గణపతి సహిత శ్రీ మైసమ్మ తల్లి 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైన్ ఫీట్ సెక్రటరీ ఆవుల కిరణ్, మందమర్రి వైఎస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, టీజీబీకేఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్, కొయ్యడ వెంకటేష్, రమణ, అనుముల సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పట్టణ జనరల్ సెక్రటరీ రెవెల్లి విజయకుమార్, 12వ వార్డు కౌన్సిలర్ ధారావత్ తిరుమల వాసు, 21వ వార్డు కౌన్సిలర్ బడికల రమేష్, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బగీర్థిపల్లిలో 10 సీసీ కెమెరాల ప్రారంభం

--గ్రామ భద్రతకు పెద్దపీట.. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

-ఎస్సై, అనిల్

భిక్కనూరు, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): భిక్కనూరు మండలం బగీర్థిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను బుధవారం ఎస్సై,అనిల్ ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలు, ప్రధాన రహదారులు, గ్రామ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణలో ఎంతో కీలకమని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు చోటుచేసుకున్నా, ఏదైనా నేరం జరిగినా సీసీ కెమెరాల ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించేందుకు, దర్యాప్తును వేగవంతం చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు కేవలం నేరాలు జరిగిన తర్వాత ఆధారాలు సేకరించడానికే కాకుండా, నేరాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యగా కూడా ఉపయోగపడతాయని వివరించారు. ప్రతి



గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పోలీసులకు ప్రజలు సహకరించినప్పుడే గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని సూచించారు. గ్రామ భద్రత కోసం ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన బగీర్థిపల్లి గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్, గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉపసర్పంచ్, స్వామి,పంచాయతీ కార్యదర్శి సౌజన్య, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, బెల్టులు, ఐడీ కార్డులు,షూస్ పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు, వారికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపడుతున్న విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రోజున సుమారు 300 మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, బెల్టులు, ఐడీ కార్డులు, షూస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. గంగాధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వమందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం, నైపుణ్యాభివృద్ధి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసానికి కళాశాలలు వేదికలుగా నిలవాలని, తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ



కళాశాలలపై నమ్మకంతో తమ పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు.సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.గంగాధర్, అధ్యాపకులు డాక్టర్ ఎన్. ఎన్. రాజు,ఎన్. నత్యనారాయణ ,వి. సదాశివ్,బి.ఎల్లయ్య,వెంకటముత్యం, విద్యాసాగర్, చంద్రమోహన్, రణధీర్ కుమార్ , సిహెచ్ రాజిరెడ్డి, ఏ. మమత, గ్రంథ పాలకులు ఆర్.వాసవి, వెంకటసాయి, శ్వేత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ కొనుగోళ్లు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ధర్నా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు,లైసెన్సులు లేకుండా బహిరంగంగా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న వ్యాపారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన మార్కెట్ కమిటీ అధికారులు అక్రమ కొనుగోళ్లను అరికట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఐ నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో కొందరు వ్యాపారులు,ట్రేడర్లు మార్కెట్ నిబంధనలను తుంగలో తొక్కుతూ వడ్లు, మొక్కజొన్న, పత్తి, అపరాలను బహిరంగంగా కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.మార్కెట్ కమిటీ నుంచి ఎలాంటి లైసెన్సులు పొందకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అక్రమ దందాలకు పాల్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.మార్కెట్ కమిటీ పరిధిలో జరిగే ప్రతి కొనుగోలు, అమ్మకంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కొందరు వ్యాపారులు యథేచ్ఛగా బహిరంగ కొనుగోళ్లు జరుపుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మార్కెట్ నిబంధనలను పాటించకుండా వ్యాపారాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోకపోతే మార్కెట్ కమిటీ వ్యవస్థ ఉన్నది ఎందుకని నిలదీశారు.రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పంటలు పండించి మార్కెట్‌కు తీసుకువస్తుంటే, వారి ప్రయోజనాలను కాపాడాల్సిన అధికారులు వ్యాపారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా మార్కెట్ కమిటీ అధికారులు అక్రమ కొనుగోళ్లకు పాల్పడుతున్న వ్యాపారులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమ్ముల. భాస్కర్,జెరిపోతుల జనార్దన్,ముంజ గోపి,



ఎగ్గొజు సుదర్శన చారి, మాడిశెట్టి శ్రీధర్, వేల్పుల ప్రసన్న కుమార్,మాచర్ల శ్రీనివాస్, బైరగొని శ్రీనివాస్, బోయిని సురేష్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రుక్మాపూర్ గ్రామం బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటన



చెగుంట నవంబర్ 12 విజన్ ఆంధ్ర) : చేగుంట: చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (ణజొ) హిమభార్గవి ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య ప్రాముఖ్యత, బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండని బాలికలకు, 21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా కొనసాగించేందుకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హిమ భార్గవి, ఎంపీడీవో టీ చిన్నారెడ్డి, ఎంపీఓ ఏ ప్రకాష్, ఏపీఓ టి శ్వేత, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ, ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ తివారి , ఏఈఓ, సర్పంచ్ కంచనపల్లి నవీన్, ఉప సర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు అంగన్వాడి సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి బాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అష్ట గ్రామంలో బయటపడిన పురాతన విగ్రహాలు

పంట కుంట పనుల్లో వెలుగుచూసిన కాలభైరవుడు, నందీశ్వరుడు, శివలింగాలు

ముధోల్ :నవంబర్ 11:విజన్ ఆంధ్ర. ముధోల్: ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా పాత ఊరు వద్ద సామూహిక పంట కుంట తవ్వకాలు చేపడుతుండగా పురాతన విగ్రహాలు బయటపడ్డాయి. కాలభైరవుడు, నందీశ్వరుడు, శివలింగాల విగ్రహాలను గుర్తించిన ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ సంఘటనా స్థలానికి చేరుకుని విగ్రహాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. అనంతరం ఉపాధి కూలీలు విగ్రహాల వద్ద ధూపదీపాలతో పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పురాతన విగ్రహాలు బయటపడటం శుభపరిణామమని అన్నారు. వేద పండితులను పిలిపించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులు విగ్రహాలను దర్శించుకునేందుకు



అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావిత్రి కోటయ్య, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు రాజేశ్వర్, మేటీలు సురుగుల అన్వేష్, ఎస్.కె. సాజిత్, పోశెట్టి, సకాలి గంగాధర్, సకాలి శీను, ఉపాధి కూలీలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పదో వార్డులో 345 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

బెల్లంపల్లి, నవంబర్ 11 విజన్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన రేషన్ సేవలు అందించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది. ఇందులో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని పదో వార్డులో 345 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
10వ వార్డు కౌన్సిలర్ దీకొండ పద్మ , లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యం లో అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నారు కాబట్టి లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్డుల



పంపిణీ కార్యక్రమంలో రేషన్ డీలర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు

పెద్దమల్లారెడ్డిలో బెల్ట్ షాపులపై యువత సమరభేరి!



-సోషల్ మీడియా వేదికగా ఉద్యమానికి శ్రీకారం..

-పాలకవర్గం మౌనంపై గ్రామస్తుల ఆగ్రహం!

-ప్రజల ఆరోగ్యం కంటే అక్రమ మద్యం వ్యాపారాలే ముఖ్యమా?

- బెల్ట్ షాపుల వెనుక ఎవరున్నారు? పాలకవర్గం సమాధానం చెప్పాలి!

- మూసివేయకపోతే ఆందోళనలు.. కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని యువత హెచ్చరిక!

భిక్కనూర్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో బెల్ట్ షాపుల వ్యవహారం మరోసారి తీవ్ర దుమారం రేపుతోంది. గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న బెల్ట్ షాపులపై యువత తిరుగుబాటు బావుటా ఎగురవేస్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని, యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలంటూ సోషల్ మీడియా వేదికగా యువత గళమెత్తుతోంది. ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా, సమస్యపై చర్చలు జరిగినా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో గ్రామ యువత నేరుగా ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది.
పాలకవర్గం మౌనం వెనుక మర్మమేమిటి?
గ్రామంలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా గ్రామ పాలకవర్గం ఎందుకు స్పందించడం లేదని యువత నిలదీస్తోంది. బెల్ట్ షాపుల నిర్వాహకులకు కొందరు ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు సైతం సోషల్ మీడియాలో చర్చకు వస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? గ్రామంలో మద్యం విక్రయాలపై పాలకవర్గం తీసుకున్న చర్యలేమిటి? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికైన పాలకవర్గం ప్రజల సమస్యలపై మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.
పత్రికల్లో వార్తలు వచ్చినా.. అధికారుల్లో చలనం ఏదీ?
బెల్ట్ షాపుల సమస్య కొత్తదేమీ కాదు. గతంలోనూ పలు సందర్భాల్లో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తనిఖీలు, సమర్థవంతమైన చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఇప్పటికైనా గ్రామంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్నది తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
మూసివేయకపోతే ఉద్యమమే.. కలెక్టర్‌కు ఫిర్యాదు!
బెల్ట్ షాపుల నిర్వహణకు తక్షణమే అడ్డుకట్ట వేయకపోతే గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యువకులు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్‌ను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులకు కూడా ఫిర్యాదు చేసి, గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ జరిపించాలని పట్టుబట్టేందుకు సిద్ధమవుతున్నారు.
ప్రత్యేక గ్రామసభ పెట్టే దమ్ముందా?
బెల్ట్ షాపుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలని యువత డిమాండ్ చేస్తోంది. మహిళలు, యువకులు, పెద్దలు సహా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించి గ్రామంలో మద్యం విక్రయాల సమస్యపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతోంది. ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా సమస్యను నిర్లక్ష్యం చేస్తే గ్రామంలో ఆందోళనలు మరింత ఉధృతమయ్యే అవకాశముందని హెచ్చరిస్తోంది.
ఇకనైనా అధికారులకు మేల్కొలుపు వస్తుందా?
ఒకవైపు యువత సోషల్ మీడియా వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే, మరోవైపు సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణపై వస్తున్న ఆరోపణలను తేలికగా తీసుకోకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. గ్రామ పాలకవర్గం కూడా తన వైఖరిని స్పష్టం చేయాలి.
ప్రజల ఆగ్రహం సోషల్ మీడియా పోస్టులకే పరిమితమవుతుందా? లేక క్షేత్రస్థాయిలో ఉద్యమంగా మారుతుందా? బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ కొరడా ఝుళిపిస్తుందా? గ్రామ పాలకవర్గం సమాధానం చెబుతుందా? ఇప్పుడు పెద్దమల్లారెడ్డిలో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది!

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో డివిజన్ సమగ్ర అభివృద్ధి

– కార్పొరేటర్ నల్ల శంకర్ సూర్య నగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రారంభం



నస్పూర్(మంచిర్యాల),నవంబర్ 11(విజన్ ఆంధ్ర): స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సహకారంతో డివిజన్ ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి, ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని 56వ డివిజన్ కార్పొరేటర్, మాజీ వైస్ ఛైర్మన్ నల్ల శంకర్ స్పష్టం చేశారు. బుధవారం డివిజన్ పరిధిలోని సూర్య నగర్ రోడ్ నంబర్-1లో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్ల శంకర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని అన్ని కాలనీలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన రోడ్లు, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించారని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచే దిశగా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కాలనీల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

మైసమ్మ 5వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేణికుంట్ల ప్రవీణ్



బెల్లంవల్లి, నవంబర్ 11 విజన్ ఆంధ్ర) : బెల్లంపల్లి శాంతిఖని మైన్‌పై నిర్మించిన శ్రీ మహాలక్ష్మి గణపతి సహిత శ్రీ మైసమ్మ తల్లి ఆలయ ఐదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రేణికుంట్ల ప్రవీణ్, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జీఎం రాధాకృష్ణ, ముఖ్య అతిథిలుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు కార్మికులు, ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోగని మేనేజర్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు, సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిన్న మల్లయ్య పేదలకై, ప్రజా సమస్యలకే నిరంతరం కృషి చేశారు

- వారి జీవితం నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం

- గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 11 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ప్రాంత ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే, ప్రజా నాయకుడు స్వర్గీయ దేశిని చిన మల్లయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో జన్మించిన దేశిని చిన మల్లయ్య ఇందుర్తి నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు విశేష సేవలందించారని గుర్తు చేసుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడిగా వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా,భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించడంతో పాటు కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ప్రజా ఉద్యమాల ద్వారా సమాజ మార్పు కోసం జీవితాంతం కృషి చేసిన దేశిని చిన మల్లయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

బాసర ఐఐఐటీ విద్యార్థులకు నిరంతరం సురక్షిత తాగునీరు అందించాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



బాసర :నవంబర్ 11(విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా: బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నిరంతరం పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం బాసర ఐఐఐటీ (ఆర్జీయూకేటీ)లో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, క్యాంపస్‌లో నీటి సరఫరా సమస్యలు, ఇతర ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి నాణ్యతను పరీక్షించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలని సూచించారు. నీరు ఎక్కడ కలుషితమవుతుందో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటితో పాటు రోజువారీ అవసరాలకు సరిపడా నీటిని నిరంతరం సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళి దర్శన్, బాసర తహసిల్దార్ మరియు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 11 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ రిపోర్టర్ కాశబోయిన రవీందర్ ఆకస్మికంగా మరణించగా,వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా రవీందర్ మృతికి కారణాలు తెలుసుకొని మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భీలు నాయక్, మాజీ ఎంపీపీ మాలోతూ లక్ష్మి,అక్కన్నపేట, కేశనాయక్ తండా సర్పంచ్ సులోచనదేవన్ నాయక్,కట్కూర్ సర్పంచ్ బాలరాజు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్, టిఆర్ఎస్ నాయకులు కాశబోయిన సాంబరాజు,భూక్య రాజు,గాల్ రెడ్డి,యూత్ నాయకుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణకు ముందడుగు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు శేరి సతీష్ రెడ్డి కృతజ్ఞతలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 12: ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్‌లోని హౌసింగ్ బోర్డు లేఔట్‌లో పాఠశాల కోసం కేటాయించిన స్థలాన్ని అధికారికంగా ప్రభుత్వ పాఠశాల స్థలంగా గుర్తించే ప్రక్రియకు ముందడుగు పడింది. ఈ విషయంలో స్పందించి చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శేరి సతీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాల అవసరాలకు కేటాయించిన ఈ స్థలాన్ని అధికారికంగా పాఠశాల స్థలంగా గుర్తించి, విద్యార్థుల ప్రయోజనాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. మంత్రి స్పందించి ముఖ్యమంత్రితో చర్చించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ పేరుతో పాఠశాల నిర్మిస్తామని నిధులు వసూలు చేసి, పిల్లర్లు వేసిన అనంతరం పనులను అసంపూర్తిగా వదిలేశారని సతీష్ రెడ్డి ఆరోపించారు. పదేళ్ల కాలంలో పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ప్రశ్నించారు. అప్పటి కార్పొరేటర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణానికి తీసుకున్న అనుమతులు, వసూలు చేసిన నిధులు, ఖర్చు చేసిన మొత్తంపై ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో అధికారిక అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టడంపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు.ప్రభుత్వ స్థలం ప్రజల ఆస్తి అని, దానిని ఎవరూ తమ సొంత ఆస్తిగా భావించకూడదని సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. పాఠశాల నిర్మాణానికి సహకరించాలనుకునే వారు సంబంధిత ప్రభుత్వ శాఖలను సంప్రదించి అధికారికంగా విరాళాలు అందించాలని సూచించారు. నిర్మాణ పనులు ప్రభుత్వ పర్యవేక్షణలో పారదర్శకంగా జరగాలని కోరారు.పాఠశాలకు పేరు పెట్టడం కంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య, పూర్తిస్థాయి భవనం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి విద్యార్థులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆస్తుల పరిరక్షణకు, ప్రభుత్వ విద్య బలోపేతానికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కూకట్‌పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కన్వీనర్ మేకల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

- సర్పంచ్ వాసాల నరేష్

జన్నారం, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని సర్పంచ్ వాసాల నరేష్ అన్నారు.బుధవారం రోజున జన్నారం మండలంలోని కిష్టపూర్ గ్రామం లో వీబీజీ రామ్ జీ పథకం ధ్వారా చేపట్టిన పను లను గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, ఉప సర్పంచ్ కోల దేవపాల కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాము నిరంతరం కృషి చేస్తానని తెలి పారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధిపనులు చేపట్టేందుకు ఈ ప్రారంభోత్సవం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముంజంపల్లి సాయి కుమార్, బోడ గోవింద్, పంచాయతీ సెక్రెటరీ ఎండి నయిమోద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై అందుబాటులో శనగ విత్తనాలు

- వ్యవసాయ అధికారి గోవిందరాజు

కుకునూరుపల్లి, నవంబర్ 11, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి మండల రైతులకు రాయితీపై శనగ విత్తనాలు అందుబాటులో ఉ న్నాయని బుధవారం మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు తెలిపారు. పప్పు దినుసుల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం 40 శాతం రాయితీపై శనగ విత్తనాలను అందజేస్తోందని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పప్పు దినుసుల సాగును ప్రోత్సహించేందుకు ఎన్‌బీఈజీ-47 రకం శనగ విత్తనాలను కుకునూరుపల్లిలోని డీసీఎంఎస్ కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పాటు అవసరమైన వివరాలు తీసుకెళ్లి విత్తనాలు పొందవచ్చన్నారు. కిలో విత్తనాల పూర్తి ధర రూ.100 కాగా, ప్రభుత్వం రూ.40.రాయితీ కల్పిస్తోందని, రైతులు కిలోకు రూ.60 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. 25 కిలోల సంచికి రూ.1,500 చెల్లించాలన్నారు. శనగ సాగు చేయాలనుకునే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోవిందరాజు కోరారు.

నారాయణఖేడ్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం.



నారాయణఖేడ్ నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల (ం+వీ=ూ/జీజ), నారాయణఖేడ్ బాయ్స్-1లో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనారిటీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాములు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి అందించిన సేవలను, దేశ విద్యాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని ప్రిన్సిపాల్ జి. రాములు విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, వారి ప్రతిభను వెలికితీశారు. అలాగే ఎస్ఏ-1 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసావత్రాలు (సర్టిఫికెట్లు), మెమెంటోలు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి, పోటీతత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్, పాఠశాల కోఆర్డినేటర్ మొహమ్మద్ జాకీర్, నర్సింగ్ ఆఫీసర్ పద్మ, అస్రా సుల్తానా, రమేష్ రెడ్డి, విఠల్ రెడ్డి, అనంత్ రాజ్, ప్రసాద్, మారూఫ్, మౌలానా, రవీందర్, నవనీత, బుజ్జమ్మ, భారతి, సుధీర్, సాయినాథ్, పీడీ సంతోష్, పీఈటీ అజీజ్ తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యా విలువలను చాటిచెప్పేలా ఈ వేడుకలు ఉ త్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

బాల్కొండ నియోజక వర్గంలో సర్పంచుల అక్రమాలు

- కార్యదర్శుల కహానీ.. -ప్రతి అనుమతికి రేట్ ఫిక్స్

- లబో దిభో అంటున్న ప్రజలు



నిజామాబాదు జిల్లా ప్రత్యేక క్లూస్ టీం నవంబర్ 11: నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గంలోని గ్రామాల్లో శృతి మీరు తున్న సర్పంచుల అక్రమాలే కాకుండా వీరికి తోడుగా కార్యదర్శుల అక్రమ వసూల్లకు పాల్పడు తున్నారనే విషయాల పై మంగళ,బుధ,వరాల్లో ప్రత్యేక క్లూస్ టీం బృందం సర్వే లో వెల్లడి అయింది. పైగా ప్రతి పనికి రేట్ ఫిక్స్, వసూళ్లకు గ్రామ కార్యదర్శికి తోడుగ స్థానిక పాత్రికేయులు కావడం విశేషం.అక్రమ వసుల్లలో సగం "పార్టీ ఫండ్" కే అంటున్న సర్పంచ్ లు. బాల్కొండ లో పట్టా భూమి ఉన్న అధి కారికంగా నాలా కన్వర్షన్ ఫీజు కట్టిన కూడా నిర్మాణాలకు లక్షల్లో డిమాండ్ చేస్తుండటం విశేషశీ.నియోజక వర్గశీలో అక్రమ వసుల్లా పై ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో,పైగా జిల్లా కలెక్టర్ ప్రజా వాణి లో ఫిర్యాదు చేసుకుంటావో చేసుకోశీడని బహాటంగా అంటున్న గ్రామ సర్పంచ్ లు అనడమే కాకుండా గ్రామానికి నేనే బాస్, నా మాటే వేదం నా మాటే శాసనం అంటూ "కలెక్టర్ ఎవరూ " అంటున్న సర్పంచ్ ల వ్యవహారం చూస్తుంటే ఎంత అహంకారమో తెలుస్తుంది.ఇది ఇలా ఉండగా నియోజక వర్గం లోని ప్రజలు ఏకమై ఇప్పటి వరకు కేంద్ర, ఆయా గ్రామ పంచాయతీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వివరాలు కావాలని కోరుతూ ఆర్. టి. ఐ చేట్టం పరిధిలో ప్రశ్నించాలని ప్రజల్ని ప్రొచ్చాహిస్తున్న మనవ హక్కుల సంఘాలు కోరడం విశేషం. బాల్కొండ నియోజక వర్గంలో సర్పంచుల అక్రమా లపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.బాల్కొండ శాసనసభ నియోజకవర్గం పరిధిలో బాల్కొండ, మోర్తాడ్, కమ్మర్ పల్లి, మెండోరా, వేల్పూర్, ఏర్గట్ల,భీమ్‌గల్, ముప్కాల్(08)మండలాలు ఉన్నాయి.బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గంలో (105) గ్రామ పంచాయి తీలు ఉండగా ఒక్క బాల్కొండ మండలంలోనే (21) గ్రామ పంచాయతీలు ఉన్నాయి.అలాగే నిజామాబాద్ జిల్లాలో మొత్తం(545)గ్రామ పంచాయతీలు ఉ శీడగా (33) మండలాలు(488)రెవెన్యూ గ్రామాలు(545) గ్రామ వంచా యతీలు (07)అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి.ఇదీ ఇలా ఉ ండగా గ్రామ కార్యదర్శులు ప్రతి పనికి రేట్ ఫిక్స్, అక్రమ వసూల్లకు స్థానిక పాత్రి కేయులు తోడు కావడం విశేషం పై ప్రత్యేక రేపటి రోజు కథనం ప్రత్యేకశీ.

మహబూబాబాద్ జిల్లాలో 19 కేసులకు సీజ్ చేయబడిన రూ.49.84 లక్షల విలువైన 99.688 కిలోల డ్రై గంజాయి దగ్ధం

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) : ఈగల్ (Elite Action Group for Drug Law Enforcement) ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్డీపీఎస్ (చీణూూ) చట్టం కింద నమోదైన 19 కేసులకు సంబంధించి పోలీసులు స్వాధీనం చేసుకున్న 99 కిలోల 688 గ్రాముల డ్రై గంజాయిని చట్టపరమైన నిబంధనల ప్రకారం పూర్తిగా దగ్ధం చేశారు. దీని విలువ సుమారు రూ.49,84,400/-గా అంచనా వేయబడింది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, గౌరవ న్యాయస్థానం అనుమతి పొందిన అనంతరం స్వాధీనం చేసుకున్న గంజాయిని ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, గోపాలపేట గ్రామంలోని AWM Consulting -- Common Bio Medical Waste Treatment Facility వద్ద నిర్దేశిత ప్రత్యేక యంత్రాల ద్వారా నిబంధనల ప్రకారం పూర్తిగా దగ్ధం చేసి ధ్వంసం



చేశారు. ఈ ప్రక్రియను మహబూబాబాద్ డీఎస్పీ (DCRB)గంద్రాతి మోహన్, సీఐ (DCRB) ఉపేందర్ మరియు పోలీసు సిబ్బంది పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగంపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని తమ భవిష్యత్తును ఉ జ్వలంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎవరైనా గంజాయి సాగు, అక్రమ రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ (ూణ-ూూ) కూడా అమలు చేస్తామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ప్రజల వద్ద ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.



మెలిగిరిపేట గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

సదాశివపేట: విజన్ ఆంధ్ర : మెలిగిరిపేట గ్రామంలో మంగలి చంద్రయ్య నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహంలోకి ప్రవేశించిన చంద్రయ్య కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని, చంద్రయ్య కుటుంబం కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ షాబుద్దీన్ ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొని చంద్రయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

ముధోల్ మండలానికి అదనపు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వినతి

భూ సమస్యల పరిష్కారంపై జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి

బాసర: నవంబర్ 11:విజన్ ఆంధ్ర): బాసరలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణరావు పటేల్ సమక్షంలో ముధోల్ మండల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ముధోల్ మండలానికి ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో తక్కువ సంఖ్యలో ఇళ్లు కేటాయించడంతో, మరిన్ని ఇళ్లు మంజూరు చేయాలని హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. అలాగే మండలంలోని భూ సమస్యలను జాయింట్ కలెక్టర్ రాథోడ్ రమేష్‌కు వివరించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మండల మాజీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కంటాయపాలెం రహదారి అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన..

- రూ.4.92 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు..

- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) : తొర్రూరు మండల ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న తొర్రూరు -- కంటాయపాలెం రహదారి అభివృద్ధికి అడుగులు పడ్డాయి. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ఈ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొర్రూరు పట్టణం నుంచి కంటాయపాలెం గ్రామానికి వెళ్లే రహదారి ఎంతో ప్రాధాన్యత కలిగినది. ఈ మార్గం ద్వారా నిత్యం అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ రహదారిపై ఆధారపడి ప్రయాణాలు చేస్తుంటారు. రహదారి అభివృద్ధి పూర్తయితే ప్రజల ప్రయాణ కష్టాలు తగ్గడంతో పాటు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. ఈ నేపథ్యంలో సుమారు రూ.4.92 కోట్ల వ్యయంతో తొర్రూరు పట్టణ పరిధిలోని తొర్రూరు -- కంటాయపాలెం రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రహదారి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించగా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు ప్రారంభమయ్యేలా కృషి చేశారు.

నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి మెరుగైన రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. రహదారి అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం తొర్రూరు నుంచి కంటాయపాలెం వరకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ఈ అభివృద్ధి పనులతో స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేకూరనుండటంతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో మరో కీలక అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వేధింపులపై అప్రమత్తంగా ఉండాలి

- బాలికలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

- విద్యార్థినుల రక్షణే లక్ష్యం ఆపదలో 100, 112కు ఫోన్ చేయాలిలి లిమహిళలు, విద్యార్థినుల భద్రతపై షీ టీం అవగాహన కార్యక్రమము

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) తొర్రూర్ డివిజన్ మహిళలు, బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని తొర్రూరు సబ్ డివిజన్ షీ టీం సభ్యులు స్వాతి, కుమారస్వామి సూచించారు. మహిళల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్టాండ్లు, కళాశాలలు, షాపింగ్ మాల్స్, రద్దీగా ఉండే రహదారులు, కూడళ్ల వద్ద మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు



ఎదుర్కొంటున్న ఈవ్‌టీజింగ్, ఇతర వేధింపుల గురించి వివరించారు. మంచి స్పర్శకు, చెడు స్పర్శకు మధ్య ఉన్న తేడాలను విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేయాలని, అలాగే టీ సేఫ్ యాప్ ద్వారా షీ టీంకు ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు సరిత, సునీత, ప్రవీణ్‌కుమార్, శిరీష, సతీష్, ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ఝాన్సీతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖరీజ్ ఖాతా భూములపై తహసీల్దార్ తీరుపై ప్రశ్నలు!

→ మంగోల్‌లో 512, 514 సర్వే నంబర్ల వ్యవహారంపై సమీర్ ఆరోపణలు

→ రిజిస్ట్రేషన్లకు ప్రయత్నాల వెనుక కారణమేంటని ప్రశ్న

→ ఆరోపణల్లో వాస్తవం లేదన్న తహసీల్దార్ వేణుగోపాల్ రావు

కుకునూరుపల్లి, నవంబర్ 11, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామంలోని సర్వే నంబర్లు 512, 514లో ఉన్న ఖరీజ్ ఖాతా భూముల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ భూముల విషయంలో కుకునూరుపల్లి తహసీల్దార్ వేణుగోపాల్ రావు తీరుపై అదే గ్రామానికి చెందిన సమీర్ పలు ఆరోపణలు చేశారు. పాత రెవెన్యూ రికార్డులు, గతంలో జారీ చేసిన ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోకుండా రిజిస్ట్రేషన్లకు ప్రయత్నాలు ఎలా జరుగుతున్నాయని ఆయన ప్రశ్నించారు. 1999 నుంచి నిలిపివేసిన రిజిస్ట్రేషన్ల బ్లాక్‌ను తొలగించి స్లాట్ బుక్ చేయడానికి ప్రయత్నాలు జరగడం వెనుక కారణమేంటని సమీర్ నిలదీశారు. ఖరీజ్ ఖాతా నుంచి భూములను తొలగించాలని గజ్వేల్ ఆర్డీవో సూచించినట్లు తహసీల్దార్ తెలిపారని పేర్కొంటూ, ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఉన్నాయా అని ప్రశ్నించారు.

1997లో జాయింట్ కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులు, హైకోర్టు ఆదేశాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించారా లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. వారం రోజుల క్రితం జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తహసీల్దార్ వివరణ ఇలా..

ఈ ఆరోపణలపై విజన్ ఆంధ్ర ప్రతినిధి ఫోన్ ద్వారా తహసీల్దార్ వేణుగోపాల్ రావును వివరణ కోరగా, బాధితుడు సమీర్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి కోర్టు ఉత్తర్వులు కూడా ఏమీ లేవని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. ఒకవైపు భూమి యజమాని సమీర్ ఆరోపణలు చేస్తుండగా, మరోవైపు తహసీల్దార్ వాటిని ఖండించడంతో ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికంగా చర్చ జరుగుతోంది.



ఎలక్ట్రోరల్ క్లబ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

దౌల్తాబాద్,నవంబర్11(విజన్ ఆంధ్ర): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల స్థాయిలో ఎన్నికల సంఘం విధులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎలక్టోరల్ క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల అనంతరం విజేతలను మండల విద్యాధికారి ప్రకటించారు. క్విజ్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుప్రియల్‌కు చెందిన మోహన్, దేవా, ఉమాచరణ్ మొదటి బహుమతి సాధించగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాపూర్‌కు చెందిన అశ్విత, సంపూర్ణ ద్వితీయ బహుమతి సాధించారు.

అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్

ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి

TUTA అధ్యక్షులు డా. ఏ. పున్నయ్య

నిజామాబాద్ నవంబర్11:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఆల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఫూఖూూ) ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్, నాన్ జాయినింగ్, ఎగ్జిస్టింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.ఏ.పున్నయ్య, కోశాధికారి డా నాగరాజు, కార్యదర్శి డా నీలిమ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డా పాత నాగరాజు,డా లక్ష్మణ చక్రవర్తి డా బాలకిషన్, డా మహేందర్ రెడ్డి, డా. ధరావత్ నాగరాజులు తెలంగాణ యూనివర్సిటీ వి. సి ప్రొఫెసర్.టి. యాదగిరిరావు మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి గార్లకు వినతి పత్రం అందించారు. అనంతరం అధ్యక్షులు డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ స్థాయిలలో పెద్ద సంఖ్యలో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల బోధన, పరిశోధన, విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.

విద్యార్థుల సంఖ్య, పరిశోధనా కార్యక్రమాలు, నూతన అధ్యయన విభాగాలు, అధ్యాపకుల పనిభారం ఆధారంగా ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ , ఖ+జ నిబంధనల ప్రకారం అన్ని ఖాళీలను పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా

నియామక ప్రక్రియకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించి, భర్తీ చేసి ఉన్నత విద్యారంగాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల పని సామర్థ్యం, పరిశోధన కార్యకలాపాలు, విద్యా నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు యూ. జీ.సీ. నిబంధనలకు లోబడి సెంట్రల్ యూనివర్సిటీ మాదిరిగా అన్ని విశ్వవిద్యాలయాల్లో ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించొద్దు..

- భవిష్యత్తు తరాల అవసరాల కోసం కాపాడాలి

ప్రజా అవసరాలకు ఉపయోగపడే ఏకైక విశాలమైన స్థలం ట్రక్ పార్క్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఈ నెల 13న ట్రక్ పార్క్ వద్ద మీడియా సమావేశం నిర్వహించాలని అసోసియేషన్ సభ్యుల నిర్ణయం,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాలకు చెందిన వివిధ అసోసియేషన్ల సభ్యులు బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించకుండా కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా అవసరాల దృష్ట్యా ట్రక్ పార్క్ స్థలాన్ని పరిరక్షించాల్సిన ఆవశ్యకతపై ఎమ్మెల్యేకు వివరించారు.

అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కూకట్‌పల్లి ప్రాంతంలో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా మిగిలి ఉన్న ఏకైక విశాలమైన స్థలం ట్రక్ పార్క్ అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లి ప్రాంత జనాభా దాదాపు 25 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని, ఇప్పటికే హైరైజ్ భవనాల నిర్మాణంతో జనాభా వేగంగా



పెరుగుతోందని తెలిపారు.

భవిష్యత్తులో పెరిగే జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చేందుకు వాటర్ ట్యాంకులు, క్రీడా మైదానాలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ప్రజా అవసరాలకు ఉపయోగపడే విలువైన స్థలాన్ని విక్రయించి ప్రజలకు దూరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాల వరకు, అలాగే కేసీఆర్ పాలనలోనూ ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షిస్తూ వచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రజల భవిష్యత్తు అవసరాలను విస్మరించి ప్రభుత్వ భూములను విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ భూముల విక్రయం ద్వారా సుమారు రూ. 40 వేల కోట్ల ఆదాయం సమకూర్చుకుని ఢిల్లీకి పంపే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుత అవసరాలతో పాటు రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ స్థలాలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్తు తరాలకు ఏమి మిగులుస్తామని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన ట్రక్ పార్క్ స్థలం వద్ద మీడియా సమావేశం నిర్వహించి, ప్రజల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ట్రక్ పార్క్ స్థలాన్ని విక్రయించకుండా కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించి, ఈ ఉద్యమానికి ప్రజల మద్దతు కూడగట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కూకట్‌పల్లి, మూసాపేట నివాసుల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి వినతి పత్రం విపరీతంగా పెరిగిన ఇంటి పన్నులను తగ్గించాలి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) : తొర్రూరు టౌన్ మున్సిపల్ పరిధిలో గృహ, వాణిజ్య , ఇతర ఆస్తులపై పెంచిన పనులను తగ్గించాలని కోరుతూ బుధవారం పాలకుర్తి క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి, మున్సిపల్ చైర్ పర్సన్ తూణం శ్రవణ్ కుమార్, స్థానిక మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు తదితరులు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న గృహ యజమానులు, వ్యాపార సంస్థల యజమానులు,ప్రైవేట్ స్కూల్స్,వాణిజ్య సముదాయాల యజమానులు, ప్రైవేట్ ఆసుపత్రుల పై తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ఇంటి పన్నుల విధింపులో భారీగా పెరుగుదల చోటుచేసుకుందని, గతంలో చెల్లిస్తున్న పన్నులతో పోలిస్తే కొన్ని ఆస్తులకు దాదాపు 10 నుంచి 12 రెట్లు అధికంగా పన్నులు విధించబడుతున్నాయని , దీనివల్ల సామాన్య గృహ యజమానులు, చిన్న , మధ్యతరహా



వ్యాపారులు, వాణిజ్య సంస్థల యజమానులు,ప్రైవేట్ స్కూల్స్, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, వ్యాపార నిర్వహణ ఖర్చులు మరియు ఇతర ఆర్థిక భారాల తో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇంత భారీగా ఇంటి పన్నులు పెరగడం ప్రజలకు మరింత భారంగా మారిందని అన్నారు.ఇటీవల మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో కూడా పెరిగిన ఆస్తి పన్నుల విషయంలో ప్రభుత్వం ఉపశమనం కల్పించినట్లు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలకు కూడా అదే విధమైన న్యాయం జరగాలని కోరుకుంటు ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కు వినతి పత్రాలు అందజేయగా వారు సానుకూలంగా స్పందించి పూర్తి సమాచారం తెలుసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు.తొర్రూరు మున్సిపల్ పరిధిలో ఇటీవల పెంచిన ఇంటి పన్నులను కనీసం 50 శాతం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి కోశాధికారి చిదురాల శ్రీనివాస్, జేఏసీ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏ దేవేందర్ రెడ్డి మధుకర్ రెడ్డి రమేష్, ముత్తినేని జయప్రకాష్ మొగుళ్ళ రవీంద్రనాథ్ వ్యాపారస్తులు ప్రతాపని వెంకటేశ్వర్లు, ఇమ్మడి రాంబాబు, కె వి రెడ్డి, తోట శ్రీనివాస్ దొడ్డ శ్రీనివాస్, కొల్లూరి రాంబాబు, కొనకళ్ళ లక్ష్మీనారాయణ, కూరపాటి సోమయ్య , కందగట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



స్వాతంత్ర సంగ్రామంలో కీలక పాత్ర

మందమర్రి, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మందమర్రి ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. స్వాతంత్ర సంగ్రామంలో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యాకూబ్,షరీఫ్,హుస్సేన్, నిజాం,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య

దౌల్తాబాద్,నవంబర్ 11(విజన్ ఆంధ్ర): రైతులకు మద్దతు ధర కల్పించి, పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య అన్నారు. దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన
స్థానిక సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వల్ల రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకునేందుకు



దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, స్థానికంగానే కొనుగోళ్లు జరగడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్,ఉపసర్పంచ్ వేంపల్లి కుమార్,పంచాయతీ కార్యదర్శి సుమన్, పాలకవర్గ సభ్యులు, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జులు కనకరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీని అస్థిరపరిచే కుట్రలను తిప్పి కొట్టాలి

- ఈనెల 18 కరీంనగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో లక్ష మందితో భారీ మహాపాదయాత్ర

- హుస్నాబాద్ లో ఓట్లు తొలగించినట్లు మంత్రి పొన్నం నిరూపిస్తారా

- సిద్దిపేట బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 11 : హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక తిరుమల గార్డెన్ లో బిజెపి నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓట్ చోరీ నినాదంతో కాంగ్రెస్ ప్రతిపక్షాలు బిజెపి పార్టీని ప్రధాని నరేంద్ర మోడీని అనవసరంగా ఆరోపణలతో అస్థిరపరిచేందుకు, రాజ్యాంగ వ్యవస్థను కించపరిచే విధంగా కుట్రలు చేస్తున్నారని దీనికి నిరసనగా



ప్రతి పార్లమెంటు నియోజవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమాలు, ముఖ్యమైన నలబై కేంద్రాలలో ఓటు పరిరక్షణ మహాసభలు నిర్వహించడానికి బిజెపి జాతీయ పార్టీ నిర్ణయించిందన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్ లో నిర్వహించిన మహా పాదయాత్రను అనుసరించి ఈ నెల18వ తేదీన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అరాచక శక్తుల్ని తరిమికొడదాం అనే నినాదంతో లక్ష మందితో కరీంనగర్ లో మహాపాదయాత్ర నిర్వహించే తలపెట్టినారని ఇట్టి మహాపాదయాత్రకు ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిల్ హాజరవుతున్నారని బిజెపి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.సర్ ప్రక్రియ గతంలో కాంగ్రెస్ పాలనలో 2000 సంవత్సరంలో కూడా నిర్వహించినారని 2022లో నిర్వహించవలసిన సర్ ప్రక్రియ కోవిడ్ కారణంగా 2026 నిర్వహిస్తున్నారన్నారు. అన్‌అనవసరంగా 13 కోట్ల ఓటర్లను తొలగించారని కాంగ్రెస్ ప్రతిపక్షాలు రామ్ లీలా మైదానంలో విదేశీ అరాచక శక్తులతో దేశాన్ని విచిన్నం చేయడానికి కుట్రలు పన్నులు గగ్గోలు పెడుతూ సభ నిర్వహించినారని ఆరోపించారు.ఎక్కడ కూడా ఒక ఓటు కూడా తొలగించలేదని, హుస్నాబాద్ నియోజకవర్గంలో కూడా 10 ఓట్లు కూడా తొలగించలేదని ఎక్కడైనా ఓట్లు తొలగించినట్లయితే మంత్రి పొన్నం ప్రభాకర్ నిరూపిస్తారా అని ప్రశ్నించారు.చనిపోయిన వారి ఓట్లు మాత్రమే తొలగిస్తున్నారని పొరపాటున ఎవరిదైనా ఓటు గల్లంతయితే ఫామ్6 ద్వారా మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.సర్ ప్రక్రియతో ఓట్లు తొలగిస్తున్నారని బిజెపి ప్రభుత్వంపై మోడీని బదనాం చేస్తున్నారని, ఓట్ చోరీ నెపం నేడుతున్నారన్నారు. విశ్వగురువు అయిన మోడీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఖమ్మం వెంకటేశం, పృథ్వీరాజ్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాచర్ల కుమార్, దొడ్డి శ్రీనివాస్, భూక్య సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి,తగరపు లక్ష్మణ్, భూశంకరాచారి, మురళీమోహన్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఖేడ్ యూనియన్ బ్యాంకులో 108వ వార్షికోత్సవ వేడుకలు

నారాయణఖేడ్ నవంబర్ 11(విజన్ ఆంధ్ర): నేటి ఆధునిక యుగంలో బ్యాంకులు కేవలం డబ్బు దాచుకునే ప్రదేశాలు మాత్రమే కావు. ప్రతి పౌరుడి ఆర్థిక అభివృద్ధికి దోహదపడే సేవా కేంద్రాలు. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలా మంది ప్రజలు బ్యాంకు సేవల గురించి పూర్తిగా తెలియక నష్టపోతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలను ఖాతాదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ యూనియన్ బాంక్ మేనేజర్ వి. స్వరూప్ కుమార్ అన్నారు.బుధవారం ప్రాంతీయ కార్యాలయంలో పూజ కారక్రమాలు నిర్వహించి ఖాతా దారులకు స్వీట్ లు, పంచి పెట్టారు ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వి. స్వరూప్ కుమార్ మాట్లాడుతు బ్యాంకులో ఖాతా తెరవడం వల్ల డబ్బు భద్రంగా ఉంటుంది. ఇంట్లో దాచుకుంటే దొంగతనం జరిగే ప్రమాదం ఉంటుంది. బ్యాంకులో దాచుకుంటే వడ్డీ కూడా వస్తుంది. అంతేకాకుండా ప్రభుత్వం అందించే పథకాలు, పెన్షన్, రైతు భరోసా వంటి డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలోనే జమ అవుతున్నాయి.



నేడు బ్యాంకులు ఎన్నో సేవలు అందిస్తున్నాయి. పొదుపు ఖాతా, రుణ సౌకర్యం, ఏటీఎం, ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులు, బీమా, ఫిక్సెడ్ డిపాజిట్ వంటివి వాటిలో ముఖ్యమైనవి. చిన్న వ్యాపారులు, రైతులు తక్కువ వడ్డీకే రుణాలు పొంది తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పు తీసుకొని ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు.
ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి. మహిళల కోసం ప్రత్యేక పొదుపు పథకాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందుబాటులో ఉన్నాయి. డిజిటల్ లావాదేవీలు చేయడం వల్ల మోసాలు తగ్గుతాయి. ప్రతి లావాదేవీకి రశీదు లభిస్తుంది.
అయితే బ్యాంకు సేవలు వాడుకునేటప్పుడు జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. ఎవరికీ ఓటీపీ, పిన్ నంబర్ చెప్పకూడదు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ చేసి ఓటీపీ అడగరు. అపరిచిత లింకులపై క్లిక్ చేయకూడదు. పాస్ బుక్, చెక్ బుక్ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో వి. స్వరూప్ కుమార్ – సీనియర్ మేనేజర్ (బి. హెడ్) సార్, రాజు పి. – మేనేజర్ (డిప్యూటీ బి. హెడ్) సార్ జి. పుల్లయ్య – స్పెషల్ సిఎస్ఏ,శ్రీకాంత్ డి. – సీనియర్ సిఎస్ఏ,కె. మేఘన రెడ్డి – సిఎస్ఏ, కిషోర్ – సబ్ స్టాఫ్,అంబదాస్ – సబ్ స్టాఫ్ ,ఎ. రామకృష్ణ – గోల్డ్ అప్రైసల్
, కొమ్ముల జ్ఞానానందం – ఎస్.యు.డి లైఫ్ ఇన్సూరెన్స్, ఖాతాదార్లు, బ్యాంకు సిబంది తదితరులు పాల్గొన్నారు.

మెద్చల్ ఆర్టీఓ కార్యాలయంలో కారు బీభత్సం

డ్రైవింగ్ టెస్ట్‌లో అదుపుతప్పి నలుగురికి గాయాలు

- లైసెన్స్ రెన్యువల్ కోసం వచ్చి ప్రమాదానికి గురైన రిటైర్డ్ ఎస్ఐ

- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

కుత్బుల్లాపూర్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తున్న సమయంలో ఓ కారు అదుపుతప్పి అక్కడే నిలబడి ఉన్న వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రిటైర్డ్ ఎస్ఐతో పాటు మరో ముగ్గురు గాయపడ్డారు. మెద్చల్ ఆర్టీఓ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో 68 ఏళ్ల రిటైర్డ్ ఎస్ఐ కుతుకూర్ నీలం రెడ్డి కాలి చీలమండ ఎముక విరగడంతో శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

స్నేహితులతో మాట్లాడుతుండగా ప్రమాదం..

వివరాల్లోకి వెళితే.. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం నీలం రెడ్డి బుధవారం మెద్చల్ ఆర్టీఓ కార్యాలయానికి వెళ్లారు. అవసరమైన ప్రక్రియ పూర్తి చేసుకున్న అనంతరం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో డ్రైవింగ్ టెస్ట్ రేంజ్ సమీపంలో తన స్నేహితులైన పి. సురేష్, పి. బాను ప్రసాద్, బాలు మహేందర్‌లతో కలిసి నిలబడి మాట్లాడుతున్నారు.

అదుపుతప్పి ఢీకొట్టిన కారు..

అదే సమయంలో డ్రైవింగ్ టెస్ట్‌లో పాల్గొంటున్న ఎస్. శంకర్ రావు కారు (ఏపీ 37 ఏడబ్ల్యూ 2529)ను నిర్లక్ష్యంగా నడపడంతో అది అదుపుతప్పి అక్కడ నిలబడి ఉన్న వారిని ఢీకొట్టినట్లు సమాచారం. ఒక్కసారిగా కారు దూసుకురావడంతో అక్కడున్న నలుగురూ ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో నీలం రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన కాలి చీలమండ ఎముక విరగగా, మిగిలిన ముగ్గురికి కూడా గాయాలయ్యాయి.

రిటైర్డ్ ఎస్ఐకి శస్త్రచికిత్స..

ప్రమాదం అనంతరం క్షతగాత్రుల్లో నీలం రెడ్డిని చికిత్స నిమిత్తం షాపూర్‌లోని మెడ్‌విజన్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల్లో ఆయన కాలి చీలమండ ఎముక విరిగినట్లు నిర్ధారణ కావడంతో శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు.

పోలీసుల కేసు నమోదు.. ఈ ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రైవింగ్ నైపుణ్యాన్ని పరీక్షించే ఆర్టీఓ కార్యాలయ ప్రాంగణంలోనే కారు అదుపుతప్పి నలుగురు గాయపడటం చర్చనీయాంశంగా మారింది.

జర్నలిస్ట్ రాయిశెట్టి ఉపేందర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) తొర్రూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ 6వ డివిజన్‌కు చెందిన జర్నలిస్ట్ రాయిశెట్టి ఉపేందర్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, ధరావత్ జై సింగ్, హపావత్ సురేష్, ధరావత్ బాలు నాయక్, రాయిశెట్టి మానస యాకేందర్, రమేష్, మంగళపెల్లి వెంకన్న, డిష్ యాకయ్య, బాలాజీ, చంటి, వెంకన్న, అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

- తొగుట సీఐ శ్రీనివాస్



దౌల్తాబాద్,నవంబర్11(విజన్ ఆంధ్ర): గ్రామ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తొగుట సీఐ శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం గ్రామ సర్పంచ్ గంగాధరి స్వప్న స్వామి, ఏఎస్సై శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు, ఇతర అవాంఛనీయ ఘటనలను అరికట్టడంతో పాటు ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో నిఘా కెమెరాలు కీలక ఆధారాలుగా నిలుస్తాయని వివరించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్, గ్రామ ప్రజలను సీఐ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నేరాల నియంత్రణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటి సాయి, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నవంబర్ 29న కార్తీకమాస బోనభోజనాలు



కార్తీక మాస వన భోజనాలు నవంబర్ 29న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహిస్తామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ దామోదర రాజనర్సింహ గారు హాజరవుతారని ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా రాష్ట్ర శాసనసభ్యులు రాష్ట్ర కార్పొరేషన్ లో చైర్మన్లు, మాదిగ ఉపకులాల కవులు కళాకారులు విద్యార్థులు యువకులు మహిళలు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య, నేషనల్ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు భూదాల బాబురావు, దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, మాదిగ యూత్ జోజా రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జెర్రిపోతుల సాయన్న, దేవరకొండ నరేష్, విద్యార్థి జోజా రాష్ట్ర అధ్యక్షులు జోగు గణేష్, నక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..

- పుల్కల్ మండలంలో అట్టహాసంగా సత్కార కార్యక్రమం!

- అవార్డు గ్రహీతలకు అభినందనల వెల్లువ

- ఉపాధ్యాయుల సేవలను కొనియాడిన విద్యాశాఖ అధికారులు, సంఘాల ప్రతినిధులు



చౌటకూర్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): పుల్కల్ మండలంలో విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ఉత్తమ సమాజ నిర్మాణానికి పునాది వేసే పవిత్రమైన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని ప్రశంసించారు. విశిష్ట సేవలందించే ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా ఇతరులకు కూడా ఎంతో స్ఫూర్తి, ప్రోత్సాహం లభిస్తాయని స్పష్టం చేశారు. ఈ గుర్తింపు ఉపాధ్యాయుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులోనూ ఇదే అంకితభావంతో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు

సీఎం సహాయ నిధి కొండంత అండ

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

- పెద్దవంగర మండలంలో 14 మంది లబ్ధిదారులకు రూ.6,01,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11(విజన్ ఆంధ్ర) పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 14 మంది బాధితులకు మొత్తం రూ.6,01,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చులు తీవ్ర ఆర్థిక భారంగా మారుతున్నాయని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ వైద్య చికిత్సకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులైన బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా ఇచ్చారు.

ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్య చికిత్స పొందాలని లబ్ధిదారులకు సూచించారు.

కార్యక్రమంలో మండల అధ్యక్షులు రంగు మురళి, సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, రామకృష్ణ రెడ్డి, దాసరి శ్రీనివాస్, పన్నీరు వేణు, యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, సీతారాం నాయక్, వివిధ గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

- పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్



మహబూబ్‌నగర్ : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకం పురోగతి, వివిధ మౌలిక వసతుల అభివృద్ధి పనుల మంజూరు, పెండింగ్ పనులపై సమగ్రంగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హాజరయ్యారు. డీఆర్‌డీఓ నర్సింహులు, డీపీఓ వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా జాబ్ కార్డుల స్థితిగతులు, కూలీల సమీకరణ, మేట్ల నియామకం, స్థానీకరణ, శిక్షణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. జలసిరి పనులు, మెటీరియల్ కాంపోనెంట్ జనరేషన్‌పై సమీక్ష నిర్వహించారు. అలాగే నూతన గ్రామ పంచాయతీ భవనాలు, గ్రామ సంఘాల (ఐూ) భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల (ూఔజ) భవనాల మంజూరు ప్రతిపాదనలతో పాటు గ్రామీణ నీటి సరఫరా (=ఔూ) మరమ్మతు పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనుల మంజూరుపై చర్చించారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు, పనుల జియో ట్యాగింగ్, జల్ శక్తి అభియాన్ (జూజీదీ) కార్యక్రమం అమలు, పురోగతిని కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడం, పెండింగ్ పనులను త్వరితగతిన పరిష్కరించడం, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించడం, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించడంపై దృష్టి సారించాలని కమిషనర్ దివ్య దేవరాజన్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలు పెంపొందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి

- మంథన్ గౌరెల్లి గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్

- రూ.3 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు మంథన్ గౌరెల్లి గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ అన్నారు. యాచారం మండలం మంథన్ గౌరెల్లి గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామం నుండి శ్రీమంతగూడెం వరకు రూ.3 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించామని తెలిపారు. ప్రత్యేకంగా అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు తదితర వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాల కోరికను నెరవేర్చిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ కు గ్రామస్థులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ మధుకర్, ఉపసర్పంచ్ యాట శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు సోమయ్య, పాలకవర్గ సభ్యులు రమావత్ రవీందర్, గోపాల్, పఠాన్ ఆస్మా అఖిల్ ఖాన్, కిరణ్, రమేష్ నాయక్, సుశీల, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

- రూ.20 వేల జరిమానా విధించిన జిల్లా పోక్సో కోర్టు

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



మెదక్, నవంబర్ 11:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని నమ్మించి, ఆమెపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి జిల్లా పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.

కేసు వివరాల ప్రకారం.. చదువును మధ్యలోనే నిలిపివేసి ఇంటి వద్ద ఉంటున్న మైనర్ బాలికకు ఆమె తల్లి కామారెడ్డి జిల్లాకు చెందిన మామిడ్ల సంజీవ్ అనే వ్యక్తితో వివాహం చేయాలని భావించింది. ఈ క్రమంలో ఇరువురి ఫొటోలు, ఫోన్ నంబర్లు పరస్పరం మార్చుకున్నారు. అప్పటి నుంచి బాలిక, సంజీవ్ ఫోన్‌లో మాట్లాడుకునేవారు. ఈ క్రమంలో సంజీవ్ తనను ప్రేమిస్తున్నానని చెప్పగా బాలిక అంగీకరించింది. అయితే బాలిక వయస్సు తక్కువగా ఉండటంతో ప్రస్తుతం వివాహం చేయడం సరికాదని ఆమె తల్లి నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలో 11.05.2021న ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలిక, 12.05.2021న కామారెడ్డిలోని తన స్నేహితురాలి ఇంటికి చేరుకుని రెండు, మూడు రోజులు అక్కడే ఉంది. అనంతరం సంజీవ్‌కు ఫోన్ చేయగా, అతను బాలికను బస్టాండ్ వద్దకు రప్పించుకుని తన ఇంటికి తీసుకెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో వివాహం చేసుకుంటానని నమ్మించి, బలవంతంగా బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. రెండు రోజుల పాటు బాలికను తన వద్దే ఉంచుకున్నాడు.

ఇదిలా ఉండగా, బాలిక కనిపించడం లేదని ఆమె తల్లి మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలుసుకున్న నిందితుడు, బాలికను బస్సు ఎక్కించి ఇంటికి పంపించాడు. ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన విషయాన్ని తల్లికి వివరించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి మనోహరాబాద్ ఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు.

ఈ కేసులో దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన తూప్రాన్ డీఎస్పీ కిరణ్ కుమార్ సమగ్ర దర్యాప్తు చేపట్టి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు.

ఈ కేసు విచారణలో మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, కోర్టు లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి సహకరించారు.

నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాధారాలను సమర్పించడంలో కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

భూ రీసర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



రంగారెడ్డి, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరును, రైతుల భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతుకు చెందిన భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వే నిర్వహణకు కనీసం 24 గంటల ముందుగానే సంబంధిత గ్రామంలోని పట్టాదారులకు నోటీసులు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రోజు, ఏ సమయంలో, ఏ ప్రాంతంలో సర్వే నిర్వహించనున్నారనే వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, నోటీసులు అందించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేకు హాజరైన రైతులతో పాటు, నోటీసులు అందించినప్పటికీ హాజరుకాని పట్టాదారుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. సర్వే నంబర్ల ప్రాతిపదికన మాత్రమే కాకుండా రైతుల వారీగా భూములను గుర్తించి హద్దులు నిర్ధారించాలని తెలిపారు. ప్రతి రైతుకు చెందిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట ఫ్లాగ్‌లు ఏర్పాటు చేసి, రైతులకు భూమి సరిహద్దులను ప్రత్యక్షంగా చూపిస్తూ వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం భూమి విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను కచ్చితంగా నమోదు చేసి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సర్వే వివరాలకు, రెవెన్యూ రికార్డుల్లోని వివరాలకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ సర్వేలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల హద్దులను నిర్ధారించడం ద్వారా సర్వే ప్రక్రియపై వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. సర్వే బృందాలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు చేరుకుని, సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం, తొందరపాటు నిర్ణయాలు, తప్పిదాలకు ఏమాత్రం తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. భూ రీసర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నాగారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని సదుద్దేశంతో ఉచితంగా టీవీని బహూకరించిన నాగారం ఉప సర్పంచ్ మీసాల నర్సింలు

విజన్ ఆంధ్ర హత్నూర : మండల పరిధిలోని నాగారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని సదుద్దేశంతో ఉచితంగా టీవీని బహూకరించిన నాగారం ఉపసర్పంచ్ మీసాల నర్సింలు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ విద్యార్థులు నేటి తరానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ నాణ్యమైన విద్యను నేర్చుకోవడం వలన ఆలోచన అభినందనీయమని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు టీవీ పాఠశాల విద్యార్థులకు అందించినందుకు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉప సర్పంచ్ నర్సింలకు అభినందన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

సేంద్రీయ వ్యవసాయంతో తక్కువ నీటితో అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం

- రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- జడ్చర్ల మండలం ఈర్లపల్లిలో గో ఆధారిత సమీకృత సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన కలెక్టర్
- సౌరశక్తితో పనిచేసే సోలార్ పాలీ టన్నెల్ ప్రారంభం
- రసాయన రహిత సాగుతో నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు అవకాశం



మహబూబ్‌నగర్ : ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి తాగునీరు, సాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

బుధవారం జడ్చర్ల మండలం ఈర్లపల్లి గ్రామంలో రైతు రాజవర్ధన్ రెడ్డి 34 ఎకరాల్లో అభివృద్ధి చేసిన గో ఆధారిత సమీకృత సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సౌరశక్తితో పనిచేసే సోలార్ పాలీ టన్నెల్‌ను ప్రారంభించారు.

క్షేత్రంలో అమలు చేస్తున్న గో ఆధారిత సేంద్రీయ వ్యవసాయ విధానాలు, వివిధ రకాల పంటల సాగు, పశుపోషణ, మునగతో పాటు ఇతర ఉద్యాన పంటల పెంపకం, సౌరశక్తి సహాయంతో మునగ ఆకుల పొడి తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఆవు పేడ, ఆవు మూత్రంతో తయారుచేసిన సహజ ఎరువుల వినియోగం, తక్కువ నీటి వనరులతో పంటలు సాగు చేస్తున్న విధానాలను రైతును అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతుల నుద్దేశించి మాట్లాడుతూ కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ

సేంద్రీయ వ్యవసాయ క్షేత్రంలో ఏ మొక్కను ఎక్కడ నాటాలి, వాటి మధ్య అంతర పంటలుగా ఏయే పంటలను సాగు చేయాలి, తద్వారా నేల సారం, పర్యావరణ సమతుల్యతతో పాటు రైతులకు ఏ విధంగా ప్రయోజనం చేకూరుతుందనే అంశాలను శాస్త్రీయ అవగాహనతో అమలు చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఇలాంటి సమీకృత వ్యవసాయ క్షేత్రాలు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు, కూరగాయలు, చిరుధాన్యాలు, ఆయిల్‌పామ్ వంటి పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశాలు ఉంటాయని వివరించారు.

సేంద్రీయ వ్యవసాయంలో ప్రారంభ దశలో నిరంతర పర్యవేక్షణ, తగిన శ్రద్ధ అవసరమని, అయితే రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా దీర్ఘకాలంలో నేల సారం పెరగడంతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని, ఐటీ వంటి ఇతర రంగాల్లో పనిచేస్తున్న వారు సైతం సేంద్రీయ వ్యవసాయం వైపు ఆసక్తి చూపడం సంతోషకరమన్నారు. రైతుల పిల్లలు వ్యవసాయానికి దూరం కాకుండా ఆధునిక సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై వారికి అవగాహన, శిక్షణ కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు.

రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం, మారుతున్న ఆహారపు అలవాట్లు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంటూ, రైతులు తమ కుటుంబ అవసరాల కోసం కొంత భూమిలోనైనా రసాయన రహిత ఆహార పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలున్న ఆహార పదార్థాలను నిత్యాహారంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సేంద్రీయ వ్యవసాయంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పిస్తూ రైతులకు మార్గదర్శకత్వం అందిస్తున్న విజయరామ్, హుస్సేన్ బాబు, ముకుంద రెడ్డి తదితరుల సేవలను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో మరిన్ని సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటుకు, రైతులు, యువతకు అవసరమైన శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సేంద్రీయ వ్యవసాయ నిపుణులు, రైతులు పాల్గొన్నారు.

బండలేమూర్ గ్రామానికి అదనంగా బస్సు ట్రిప్పులు వేయాలి

- బండలేమూర్ గ్రామ సర్పంచ్ పాతులోత్ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి ప్రజల, విద్యార్థుల అవసరం సౌకర్యార్థం అదనంగా బస్సు ట్రిప్పులను నడిపించాలని బండలేమూర్ గ్రామ సర్పంచ్ పాతులోతు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ కోరారు. ఈ మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామం ప్రజలకు విద్యార్థులకు అనువైన సమయంలో బస్సులు లేవని అన్నారు. పాఠశాల, కళాశాలల సమయానికి బస్సు ట్రిప్పు లేక విద్యార్థులు అనేక అవస్థలకు గురవుతున్నారని అన్నారు. గ్రామంలో ప్రజలు తమ అవసరాల నిమిత్తం ఇతర గ్రామాలకు వెళ్లడానికి ఉదయం 9:30 దాటితే మధ్యాహ్నం 2 గంటల వరకు బస్సులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠశాలలకు పోవడానికి ఉదయం బస్సు ఉన్నప్పటికీ మళ్లీ సాయంత్రం విద్యార్థులు ఇండ్లకు రావడానికి బస్సు ట్రిప్పులేక నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. కావున బండలేమూర్ గ్రామ ప్రజల, విద్యార్థుల సౌకర్యార్థం బండ లేమూర్ నుండి 11, 12 గంటల మధ్యన ఒక బస్సు, మళ్ళీ సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఒక ట్రిప్పును బండ లేమూర్ వరకు వేయాలని చెప్పారు. అలాగే బండ లేమూర్ కు ఇబ్రహీంపట్నం నుండి రాత్రి 8:00 దాటితే బస్సు లేకపోవడంతోటి గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని చెప్పారు. 8 గంటల తర్వాత కొంతమంది గ్రామస్థులు పనుల నిమిత్తం ఇబ్రహీంపట్నం, ఇతర ప్రాంతాలకు పోయి వచ్చేవారు ఇబ్బందులపాలవుతున్నారని అన్నారు. కావున ఇబ్రహీంపట్నం నుండి రాత్రి 8 గంటల వెళ్ళే బస్సును ఎనిమిదిన్నరకు వేయాలని డిపో మేనేజర్ ను కోరడం జరిగిందని అన్నారు. దీనికి మేనేజర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జాపాల సుదర్శన్, ఎర్ర సత్తయ్య , జట్రోత్ శ్రీను, కెల్లోత్ కిషన్, మనోహర్, వర్త్య బన్నీ తదితరులు పాల్గొన్నారు.



లింబాద్రి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానంలి

నిజామాబాద్ నవంబర్ డి11:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నవంబర్ కార్తిక మాసంలో జరగనున్న ప్రజల ఆరాధ్య దైవం లింబాద్రి గుట్ట (నింబాచల) శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక జాతర సందర్భంగా నిర్వహించనున్న స్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ ప్రధాన అర్చకులు వేల్పూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.
ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

పల్లాటి జగన్ సంతాప సభను విజయవంతం చేయాలి

= ఈ నెల 13న నోముల గ్రామంలో నిర్వహణ

=ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 11(విజన్ ఆంధ్ర): నవతెలంగాణ మంచాల రిపోర్టర్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు పల్లాటి జగన్ సంతాప సభను విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎర్ర లింగం పిలుపునిచ్చారు. ఈ నెల 13న మంచాల మండలం నోముల గ్రామంలో జగన్ సంతాప సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యలపై తన కలం ద్వారా గళమెత్తిన పల్లాటి జగన్ మృతి జర్నలిజం రంగానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంతాప సభకు జర్నలిస్టులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎర్ర లింగం కోరారు.

సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 11 : కరీంనగర్, హుస్నాబాద్ ప్రాంతాలకు చెందిన ఈనాడు సీనియర్ జర్నలిస్టులు కొండ లక్ష్మణ్, కొండ రవీందర్ ల మాతృమూర్తి తల్లి కొండ లక్ష్మి ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా కొండ లక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, దివంగత కొండ లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

కొండు బానేష్,రైతు సంఘం,మంచిర్యాల జిల్లా కార్యదర్శి,



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశము జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించుకుని జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ వర్ష బావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, జిల్లాలో కరువు పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంతోపాటు సాగునీరు, తాగునీరు, పశుగ్రాస సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జిల్లాలో నెలకొన్న వర్షా భావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని, పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీరు అందక పెట్టుబడులు నష్టపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతోందని, జిల్లాలో కరువు తీవ్రమవుతున్న క్షేత్రస్థాయిలో అంచనా వేసి, బాధిత రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని, వ్యవసాయానికి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు పత్తి మిర్చి పంటలకు ఎకరాకు 50, వేల రూపాయలు, కూరగాయలలు, ఇతర పంటలకు ఎకరాకు 20, వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని, గ్రామాలు, పట్టణాల్లో తాగు నీటి కొరత నివారణకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని, పశువులకు మేత కొరత లేకుండా ఉచితంగా లేదా రాయితీపై పశుగ్రాసం సరఫరా చేయాలని, గ్రామస్థాయి నుంచి కరువు ఉపశమన చర్యలు ప్రారంభించి, గ్రామాల వారిగా పంట నష్టం, తాగునీరు ఎద్దడి, పశుగ్రాస సమస్యలను గుర్తించి బాధితులకు సహాయం అందించాలని, కరువు కారణంగా ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులు, కవులు కౌలు రైతులు, చిన్న సన్న కారు రైతుల కోసం ఉపాధి హామీ పనులను విస్తరించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని, రబీ సాగు సాధ్యం కానీ ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని, నీరు అందుబాటులో ఉన్న బోరు బావుల వినియోగంలో రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, చెరువులు, బావులు, భూగర్భ జలాల లభ్యతను బట్టి ఆరుతడి పంటల సాగుకు అవకాశం కల్పించాలని, కౌలుకు భూములు తీసుకొని సాగు చేసిన వాస్తవ సాగు దారు లను గుర్తించి వారికి కూడా పడ్డ నష్టపరిహారం అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర లభించని సందర్భాల్లో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలు, తాగు, సాగు నీటి లభ్యతపై సామగ్ర వివరాలు వెల్లడించాలని, నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలకు సరపర చేస్తున్న నీటిని సమీక్షించి ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కరువు ప్రభావిత పేద కుటుంబాల ఆహార భద్రత కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 నిత్యవసర వస్తువులు సరపర చేయాలని, కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచన వేయాలని, జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసిన అంశాలపై సమగ్ర నివేదికలు పంపించాలని, రైతులకు హామీలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా ఆర్థిక సహాయం అందించాలని, కరువు ప్రభావంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా, గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కరువు బాధిత రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో
ఇందారపు రాజేష్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి,
నరాల ప్రహ్లాద్ కౌలు రైతు ల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,
ఎలిగేటి భీమేష్, ఎడ్ల బాపు, కమ్మరి చంద్రయ్య, గజ్జల వెంకన్న, కంబాలరాజం, మాడవిదొలత రావు, చెన్నూర్ శంకర్, ఎలగల సంపత్, అశోక్, అంకుష్, తదితరులు పాల్గొన్నారు,



ఎల్‌నినో ప్రభావంపై నీటి సంరక్షణ అవగాహన సదస్సు

పెద్ద శంకరంపేట్, నవంబర్ 11: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలంలోని చీలపల్లి, దానంపల్లి గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావంతో రానున్న నీటి ఎద్దడి పరిస్థితులపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. రానున్న ఆరు నెలల్లో నీటిని పొదుపుగా వినియోగించాలని, యాసంగిలో వరికి బదులుగా జొన్నలు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న, కుసుమలు, నువ్వులు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. పామాయిల్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని వివరించారు. ఉపాధి హామీ ఏపీవో సంతోష్ ఫామ్ పాండ్లు, సోక్ పిట్లు, బోర్‌వెల్ రీఛార్జ్‌పై అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ అధికారులు తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ, ఎంపీఓ జాకీర్ హుస్సేన్, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, ఏఈఓ అఖిల్, డీఈ నరేష్, ఏఈ నిఖిలేష్, సర్పంచులు శంకర్, కవిత, కాంగ్రెస్ నాయకులు నారా గౌడ్, మధుసూదన్, గ్రామ కార్యదర్శులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ విద్యార్థిని అక్షిత ఎంపిక

చౌటకూర్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):– క్రీడారంగంలో విశేష ప్రతిభ చాటుతూ సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని అక్షిత అరుదైన ఘనత సాధించింది. వచ్చే నెలలో మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఆమె ఎంపికైంది.నిరంతర సాధన, పట్టుదలతో రాణిస్తూ రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకోవడంపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్న అక్షితను ప్రిన్సిపల్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు. రాబోయే జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



నవనాథ సిద్దుల గుట్ట చైర్మన్ గా రవికుమార్ ప్రమాణ స్వీకారం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నవనథ సిద్దుల గుట్ట చైర్మన్ గా ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సిద్ధుల గుట్ట ఛైర్మన్ గా శ్రీ మానుకొండ రవికుమార్ (జిమ్మీ రవి) గారు మరియు ఆలయ కమిటీ సభ్యులుగా పొద్దుటూరి చరణ్ రెడ్డి గారు హజారి సతీష్ గారు చెందేశి శ్రీనివాస్ గారు కొంతం మంజుల మురళి గారు మరియు ముఖ్య సలహాదారులుగా భారత్ గ్యాస్ సుమన్ గారు కోడిదల మల్లయ్య గారు బట్టు శంకర్ గారు సలహాదారులుగా దున్నాల రామ గౌడ్ గారు పడకండి గంగారెడ్డి గారు చక్రవర్తి గారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి సిద్దుల గుట్టలో అభివృద్ధి పనులు నిరంతరం జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 25 లక్షల రూపాయలతో అన్నదాన కార్యక్రమానికి షెడ్డును రెండు రూములు మరియు ఒక ఆఫీస్ రూమును రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను వాటికి షెడ్ నిర్మించడం జరిగింది. అంతేకాకుండా టూరిజం శాఖ మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు వచ్చినప్పుడు పెద్ద షెడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిధులను మంజూరు. చేశారని త్వరలోనే దానికి భూమి పూజ చేస్తామన్నారు అదే విధంగా రోడ్డు ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడి నుండి కోనేరు వరకు సిసి రోడ్డుకు కూడా త్వరలో భూమి పూజ చేస్తామని ఆయన తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మారా చంద్రమోహన్ గారు సాయిబాబా గౌడ్ గారు మున్సిపల్ చైర్మన్ గోనె లహరి రఘు గారు వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి గారు మరియు సీనియర్ నాయకులు కాందేశ్ శ్రీనివాస్ గారు జీవన్ గారు సదాశివ గారు లింగ గౌడ్ గారు వాసు గారు వెంకట్రాం రెడ్డి గారు కౌన్సిలర్లు డార్లింగ్ రమేష్ గారు భూపేందర్ గారు చాలా ప్రసాద్ గారు గంగోలి గౌడ్ గారు నార్ మే నవీన్ గారు రేగుల సత్యం గారు అజ్జు భాయ్ గారు మురళి పాస్క నరసయ్య శ్రీనివాస్ గౌడ్ ఆర్మూర్ పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్ తో కలిసి పాల్గొన్న జీవన్ రెడ్డి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్ నిర్మల్ లో తల పెట్టిన రైతు గర్జన సభలో పాల్గొనేందుకు బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు నిర్మల్ రైతు గర్జన సభకు వెళుతూ మార్గ మధ్యలో గల ఆర్మూర్ పట్టణానికి చేరుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు ఆర్మూర్ నియోజకవర్గం నలు మూలలతో పాటు పట్టణ నుంచి పెద్ద ఎత్తున కదిలిన బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు జీవన్ రెడ్డి పిలుపు. మేరకు ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నారు కాసేపటికి కేటీఆర్ వాహన ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి వచ్చేది కే సిఆర్ రాజ్యమే అని దిక్కులు పి క్కటిల్లెల నినాదించారు గులాబీ సైన్యం కోలాహల మధ్య కేటీఆర్ తన కారు దిగి పార్టీ నేతలు కార్యకర్తలు ఆప్యాయంగా పలకరించారు ఆర్మూర్ నియోజకవర్గ నలు మూలల నుంచి వచ్చిన నాయకులు పూల మాలలు బోకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు జీవన్



రెడ్డితో పాటు పలువురు నాయకులు, కేటీఆర్ ను శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పలువురు గులాబీ నేతలు కార్యకర్తలను కేటీఆర్ కు పరిచయం చేశారు కేటీఆర్ తో సెల్ఫీలు దిగేందుకు పార్టీ నేతలు ఎగబడ్డారు అనంతరం కేటీఆర్ జీవన్ రెడ్డి తో కలిసి పార్టీ నాయకులు శ్రేణు లకు అభివాదం చేస్తూ ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్ద నుంచి బయలుదేరి నిర్మల్ వెళ్లారు.

టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

నిజామాబాద్ నవంబర్ 11:(విజన్ ఆంధ్ర) ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని (ముజీబ్) అధ్యక్షతన టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి టీఎన్జీవో నిజామా బాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ హాజరై ఎజెండా అంశాలపై మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 2 ణూా లు విడుదల చేసేందుకు కృషిచేసిన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.,ఇదే ఉద్యమ పటిమతో ఉద్యోగులకు రావాల్సిన ర్రా=జ, పెండింగ్ ణూా లు, మరియు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను పటిష్టంగా అమలు చేయుటకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో తరచుగా చర్చలు జరుగుతున్న కొంతమంది ఉన్నతాధికారుల అలసత్వంతో నూతన హెల్త్ స్కీమ్ పటిష్టంగా అమలు కాలేకపోతుందని, దీన్ని సమన్వయం చేసుకొని ఉద్యోగులకు కొత్త హెల్త్ విధానాన్ని సమర్థవంతంగా అమలు



చేయుటకు కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని(జూపా) తొలగించి, పాత పెన్షన్ విధానాన్ని(ర్రూపా) ను అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల శ్రేయస్సుకోసం టీఎన్జీవో కేంద్ర సంఘం తీసుకోబోతున్న ప్రతి నిర్ణయానికి నిజామా బాద్ జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతును ఉంటుందని తెలియజేశారు.

కొంతమందికి నష్టమైనా.. కొన్ని తరాలకు భవిష్యత్తు ఇవ్వాలనే తమ్మిడి కుంటను కాపాడాం: సీఎం రేవంత్ రెడ్డి

- నిజ జీవితంలోనూ హీరో నాగార్జునే.. 2 ఎకరాలు ఇచ్చి చెరువుకు ప్రాణం పోశారు!

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు 14 ఎకరాలకు కుంచించుకుపోయి కనుమరుగయ్యే దశకు చేరిన తమ్మిడి కుంట.. ఇప్పుడు 30 ఎకరాల్లో సరికొత్త అందాలతో నగరవాసులను ఆకట్టుకుంటోంది. మంగళవారం తమ్మిడి కుంట చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవంపై కీలక ప్రకటనలు చేశారు.

కొంతమందికి నష్టం.. కానీ తరాలకు మేలు!

కొంతమందికి నష్టం జరిగినా, కొన్ని తరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలన్న సంకల్పంతోనే తమ్మిడి కుంటను అభివృద్ధి చేశామని సీఎం స్పష్టం చేశారు. ఆక్రమణలతో 14 ఎకరాలకు కుంచించుకుపోయిన చెరువును 30 ఎకరాలకు విస్తరించామని తెలిపారు. ఇది కేవలం ఒక చెరువు అభివృద్ధి కాదని, రాబోయే తరాలకు ఇస్తున్న భరోసా అని అన్నారు.

నాగార్జున మనసు.. చెరువుకు ప్రాణం!

అక్కినేని నాగార్జున మంచి మనసుతో ముందుకు వచ్చి 2 ఎకరాలు ప్రభుత్వానికి అందించారని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా నాగార్జున గారు హీరోగా నిలిచారని కొనియాడారు. ఆయన సహకారం లేకపోతే ఈ చెరువు ఇంత అందంగా తయారయ్యేది కాదని అన్నారు.

1372 చెరువుల్లో సగం మాయం!

హైదరాబాద్ అంటేనే రాక్స్ అండ్ లేక్స్ సిటీ అని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో 1372 చెరువులు ఉంటే రకరకాల కారణాలతో 50 శాతం చెరువులు మాయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల ఆక్రమణల వల్లే వర్షాలు వస్తే రోడ్లపై నీళ్లు నిలుస్తున్నాయని, కాలనీలు జలమయం అవుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.

మూసీ.. ఒకప్పుడు జీవనది, ఇప్పుడు కాలుష్య నది!

ఆనాడు మూసీ వరదల నుంచి నగరాన్ని కాపాడేందుకు నిజాం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారని సీఎం గుర్తుచేశారు. వికారాబాద్ నుంచి మొదలైన ముచుకుందా నది, మూసా, ఈసా కలిసిన చోట మూసీగా మారిందని వివరించారు. ప్రపంచంలో చాలా ప్రాంతాల్లో నదీ నాగరికత అభివృద్ధి చెందిందని, ఆనాడే ఇది గుర్తించి వందేళ్ల క్రితమే నిజాం మూసీ నదీ పరివాహకాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు.

కానీ ఇప్పుడు మూసీ కాలుష్యమయంగా మారిపోయిందని, మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నల్లగొండ ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని, అందుకే ఈ పరిస్థితి మారాలని మూసీ పునరుజ్జీవనం చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు.

మూసీకి పునరుజ్జీవం.. సుందరీకరణ కాదు!

ప్రకృతిని పరిరక్షించాలన్నదే తన ఆలోచన అని, హైదరాబాద్‌ను విశ్వనగరంగా నిలబెట్టడం కోసమే తమ తపన అని సీఎం చెప్పారు. అందులో భాగంగానే చెరువులను పునరుద్ధరిస్తున్నామని, సహకరించిన అందరినీ అభినందిస్తున్నానని అన్నారు.

మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని, మూసీ ప్రక్షాళనలో ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఇందుకు కలిసి నడవాల్సిన అవసరం ఉందని చెప్పారు. త్వరలోనే మూసీ పునరుజ్జీవం తొలి దశ పనులు ప్రారంభించబోతున్నామని ప్రకటించారు.

నగర ప్రజల జీవితాలు మూసీ నదితో ముడిపడి ఉన్నాయని, నదుల పేర్లు ఆడబిడ్డలకు పెట్టుకునే సంస్కృతి మనదని సీఎం అన్నారు. మూసీ నది సుందరీకరణ కాదు, మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామని పిలుపునిచ్చారు. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే, చెరువులను ఆక్రమణల చెర నుంచి విడిపించాల్సిందే అని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు, అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని కోరారు.

ఇక వర్క్ ఫ్రమ్ హోమ్ కాదు.. వర్క్ ఫ్రమ్ తమ్మిడి కుంట!

నిన్నటి వరకు శిల్పారామం గురించే మాట్లాడుకున్నారని, ఇవాళ్టి నుంచి తమ్మిడి కుంట గురించి మాట్లాడుకుంటారని సీఎం అన్నారు. ఇక నుంచి వర్క్ ఫ్రమ్ హోమ్ కాదు, వర్క్ ఫ్రమ్ తమ్మిడి కుంట అంటారని సరదాగా వ్యాఖ్యానించారు. ఇక్కడ భద్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇక్కడ లేక్ ఎకానమీని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు.

చెరువు ఆవరణలో ఒక జమ్మి చెట్టును నాటాలని రంగనాథ్ గారికి సూచన చేస్తున్నానని సీఎం అన్నారు. అలా చేస్తే దసరా వేడుకలకు చెరువులు వేదికగా మారుతాయని, మన సంస్కృతిని కాపాడుకోవడానికి చెరువులు వేదిక అవుతాయని చెప్పారు.

అనారోగ్యంతో ఉన్న స్వామికి ఎమ్మెల్యే పరామర్శ

దౌల్తాబాద్,నవంబర్ 11(విజన్ ఆంధ్ర): ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గంగాధరి స్వప్న భర్త స్వామిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న స్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అల్లి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అయ్యగారి నర్సింలు, యువజన నాయకులు సయ్యద్ ఖలీలోద్దీన్, ముత్యంగారి స్వామి,సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

విషవాయువుల ముసుగులో మంచిర్యాల

కనీస రక్షణ లేకుండానే పోలీసుల విధులు..

రంగంలోకి దిగిన విజన్ ఆంధ్ర!

డంపింగ్ యార్డులో నిత్యం వ్యర్థాల దహనం..
రోగాల బారిన పడుతున్న కాలనీల ప్రజలు
అమరవీరుల స్తూపం నుంచి లక్ష్మీ టాకీస్ వరకు కమ్మేసిన దట్టమైన పొగ
మాస్కులు లేకుండా చలిలో, విషపొగలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు మాస్కుల పంపిణీ
పోలీస్ సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి



హాజీపూర్ మంచిర్యాల నవంబర్ 11 విజన్ ఆంధ్ర) హాజిపూర్ ::: మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాలుష్యం కోరలు చాచుతోంది. పట్టణ ప్రజల ఆరోగ్యంతో పాటు నిరంతరం ప్రజారక్షణలో ఉండే పోలీసుల ఆరోగ్యాన్ని సైతం డంపింగ్ యార్డు పొగ హరిస్తోంది. మంగళవారం సాయంత్రం మంచిర్యాల పట్టణంలోని ప్రధాన కూడళ్లన్నీ దట్టమైన విష పొగతో నిండిపోయి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కాలనీలను మింగేస్తున్న విషపొగ

ఆండాలమ్మ కాలనీ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డులో నిత్యం మున్సిపాలిటీ వ్యర్థాలతో పాటు హాస్పిటల్ బయో-వేస్ట్, హోటళ్ల వ్యర్థాలు, ప్రమాదకరమైన ఇతర వ్యర్థాలను ఒకేచోట వేసి దహనం చేస్తున్నారు. దీనివల్ల వెలువడుతున్న ప్రమాదకరమైన విషవాయువుల ప్రభావంతో ఆండాలమ్మ కాలనీ, రాళ్ళపేట, రంగంపేట, లక్ష్మీనగర్, గ్రీన్ సిటీ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. స్థానికులు ఎంత మొరపెట్టుకున్నా అధికారుల తీరు మారకపోవడం గమనార్హం.

మంగళవారం సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో డంపింగ్ యార్డులో పెద్దఎత్తున చెత్తను తగులబెట్టడంతో ఆ ప్రాంతమంతా భీతావాహ వాతావరణం నెలకొంది. అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహం ప్రాంతాలతో పాటు లక్ష్మీ టాకీస్ చౌరస్తా వరకు దట్టమైన పొగ కమ్మేసింది. ఈ ప్రమాదకర పరిస్థితిని 'విజన్ ఆంధ్ర' ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కెమెరాల్లో బంధించారు.

విషపొగలో, చలిలో పోలీసన్నల అవస్థలు --- విజన్ ఆంధ్ర మానవతా దృక్పథం

ఓవైపు కాలుష్యపు పొగ, మరోవైపు రాత్రి వేళ పెరుగుతున్న చలిని సైతం లెక్కచేయకుండా రాత్రి 9:30 గంటల సమయంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తూ కనిపించారు. అంతటి ప్రమాదకర విషవాయువులు అలుముకున్న చోట విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ముఖానికి కనీస రక్షణ అయిన 'మాస్క్' కూడా లేకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పట్టింది. దీన్ని గుర్తించిన 'విజన్ ఆంధ్ర' బృందం వెంటనే అక్కడి పోలీసులను ఆరా తీసి, వారికి స్వయంగా మాస్కులను పంపిణీ చేసి బాధ్యతాయుతమైన మానవత్వాన్ని చాటుకుంది.

ప్రభుత్వ పెద్దన్న పాత్ర అవసరం....

ఎండనక, వాననక, పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో ఎలాంటి విపత్తు వచ్చినా, శాంతిభద్రతల సమస్య తలెత్తినా మొదటగా స్పందించేది పోలీస్ యంత్రాంగమే. బయటకు గంభీరంగా కనిపించినప్పటికీ ప్రజలకు ఆపద వస్తే ఓపికతో విని, న్యాయం జరిగే వరకు బాసటగా నిలిచేది పోలీసులే. అలాంటి సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య రక్షణ చర్యలు, కాలుష్య నివారణ మాస్కులు కూడా అందుబాటులో లేకపోవడం తీవ్ర విచారకరం.

నిరంతరం ప్రజాసేవలో ఉండే పోలీస్ సిబ్బంది ఆరోగ్యం దెబ్బతినకుండా వారి సంక్షేమం (శ్రీశ్రీశ్రీఅవ ఔవశ్రీఖుతీవ) పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అన్ని పనులూ నిర్వర్తిస్తున్న పోలీసులకు తగిన కవచాన్ని, వసతులను కల్పిస్తూ పెద్దన్న పాత్ర పోషించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.